ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 26-05- 2026 | సంపుటి: 17, సంచిక: 53, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## రైతు-కార్మిక-మహిళా

# భరోసా



## సీపీఐ, సీపీఎం ప్రతినిధి బృందాలతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీలు

**కార్మికుల కనీస వేతనాల పెంపుపై వామపక్ష పార్టీల అభినందనలు**

**కేంద్రం సహకరించకపోయినా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నాం**

**ధాన్యం, మొక్కజొన్న సేకరణలో ప్రభుత్వం భారీ భారం భరిస్తోందని వెల్లడి**

**సన్నవడ్లకు రూ.500 బోనస్‌తో రైతులకు ఊరట కల్పిస్తున్న ప్రభుత్వం**

**మూసీ పునరుజ్జీవంతో నగరాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి అవకాశాలపై దృష్టి**

**నిర్వాసితులకు స్థానికంగానే గృహాలు మంజూరు చేస్తామన్న సీఎం హామీ**

**ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్న రేవంత్ రెడ్డి**

**విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు**

**8 వేల మహిళా సంఘాల భవనాల శంకుస్థాపనతో గ్రామీణ మహిళలకు మరింత బలం**



హైదరాబాద్, మే 25 (ప్రజాకలం) : రాష్ట్రంలో రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీపీఐ, సీపీఎం ప్రతినిధి బృందాలతో వేర్వేరుగా సమావేశమైన ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం, రైతుల ధాన్యం కొనుగోలు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, ప్రభుత్వ విద్యలో సంస్కరణలు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై ముఖ్యమంత్రి విస్తృతంగా స్పందించారు. మొదటగా సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని కలిసింది. ఈ సందర్భంగా కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లే దేశంలో ఇంధన సంక్షోభం

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వీహెచ్**



హైదరాబాద్, మే 25 (ప్రజాకలం) : : ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే దేశం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని.. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పెట్రోల్ కొరత, విపరీతమైన ధరల పెరుగుదల, అంతర్జాతీయ పరిణామాలు, దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...



**ఎల్ అండ్ టీ నుండి హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ -1 టేక్ ఓవర్ కి రూ.13,600 కోట్ల**

# రీ ఫైనాన్సింగ్

## ఐఆర్ఎఫ్‌సీ తో రుణ ఒప్పందం

**- హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక బలం**

**- పట్టణ రవాణా విస్తరణకు దీర్ఘకాలిక నిధుల సమీకరణ**

న్యూఢిల్లీ, మే 25 : హైదరాబాద్ నగర పట్టణ రవాణా మౌలిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రూ.13,600 కోట్ల వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్ పొందింది. ఢిల్లీ లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ఒప్పందం పై ఐఆర్ఎఫ్‌సీ మరియు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్)లిమిటెడ్, హెచ్ఎమ్ఆర్ఎల్ ల మధ్య ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ & సీఈఓ శ్రీ మనోజ్ కుమార్ దుబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో సమర్థవంతమైన, సుస్థిరమైన మరియు ప్రజానుకూల ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు

# శాశ్వత పరిష్కారం

**తెలంగాణ-కర్ణాటక రాష్ట్రల మధ్య సాగు,త్రాగునీటి వినియోగంపై సానుకూల చర్చలు**

**ఉభయ రాష్ట్రల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సమన్వయం చేసుకుంటాం**

**తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగ కుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలి**

**రెండు రాష్టాలకు ఉపయోగపడే రీతిలో సాగునీటి,త్రాగునీటి ప్రాజెక్టులపై కూలంకషంగా చర్చలు**

**కృష్ణానదిపై ప్రాతిపదిత బ్యారేజ్ నిర్మాణ అంశాలపై సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చ**

**మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్, మే 25 (ప్రజాకలం) : నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా-కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి

తరువాయి 2వ పేజీలో...

## ఇదేనా ప్రజా పాలన?

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కుప్పకూలిన ప్రభుత్వ వైద్య సేవలు**

**మాజీ మంత్రి హరీష్ రావు**



హైదరాబాద్, మే 25 (ప్రజాకలం) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య సేవలు కుప్పకూలాయని మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తాండూరులో అంబులెన్స్ రాక రైల్వే ప్లాట్‌ఫార్మ్‌పై మహిళ ప్రసవించడం, భద్రాచలంలో వాహనం లేక మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## వడదెబ్బతో ఒక్కరోజే 76 మంది మృతి

**ఏపీలో 48.3 డిగ్రీలు, తెలంగాణలో 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత!**

**ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నట్లుగా ఉష్ణోగ్రతలు**

**విలవిలలాడుతున్న జనం**



హైదరాబాద్, మే 25 (ప్రజాకలం) : తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ మిన్నంటుతోంది. ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నట్లుగా ఉష్ణోగ్రతలు నమోదువుతుండటంతో జనం విలవిలలాడుతున్నారు. వడదెబ్బతో ఆదివారం నాడు ఏపీలో 18 మంది, తెలంగాణలో ఏకంగా 58 మంది మృతిచెందం విషాదాన్ని నింపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో ఏకంగా 48.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో పాటు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకుల్లో 48.1 డిగ్రీలు, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల చొప్పున అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రంలోని మొత్తం 17 జిల్లాల్లోని దాదాపు 174 మండలాల్లో పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటేశాయి.

**పిడుగులతో కూడిన వర్షాలు**

ద్రోణి ప్రభావంతో ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి, మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

తరువాయి 2వ పేజీలో...

## బహిరంగ నమాజ్, జంతు బలి నిషేధం..



సీఎం యోగి కీలక ఆదేశాలు

2లో

## కలం కౌంటర్



## పిల్లాయిపల్లిలో విచ్చలవిడిగా

# బెల్ట్ షాపులు



2లో

## ఎక్సైజ్ శాఖ నియంత్రణ ఎక్కడ..?

**మండల వ్యాప్తంగా మద్యం అమ్మకాలపై కట్టడి చేయాలి**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముద్దగోని సతీష్ గౌడ్ డిమాండ్**



భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజా కలం): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న మద్యం బెల్ట్ షాపులపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో 5 నుండి 6 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ముద్దగోని సతీష్ గౌడ్ ఆరోపించారు. గ్రామసభలో బెల్ట్ షాపులను పూర్తిగా నిలిపివేయాలని తీర్మానం చేసినా అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను నిర్మూలించాలని ప్రకటించినప్పటికీ గ్రామాల్లో మాత్రం యథేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక ప్రజలు ధర్నాలకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

తరువాయి 2వ పేజీలో...

## రికార్డు స్థాయిలో

# ధాన్యం కొనుగోళ్లు

## కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది

**నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు**

**తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, మే 25 (ప్రజాకలం) : కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ.. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు బీజేపీ నేతలు రైతు ఘోస -బీజేపీ భరోసా పేరుతో బస్సు యాత్రలు చేపట్టిందని దుయ్యబట్టారు. ఇది కేవలం ఒక రాజకీయ నాటకమని ఆయన కొట్టిపారేశారు.

తరువాయి 2వ పేజీలో...

# రైతు-కార్మిక-మహిళా భరోసా

మొదటి పేజీ తరువాయి...

అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కూడా ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అభినందించింది. ఈ సమావేశాల్లో ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ, ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి, బాగం హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పి.సుదర్శన్ తదితర వామపక్ష నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు ప్రకటించడం తప్ప పంట కొనుగోళ్లలో తగిన సహకారం అందించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని, కనీసం 30 శాతం కూడా కేంద్రం కొనుగోలు చేయడం లేదని అన్నారు. అయినప్పటికీ రైతులు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే భారీ భారం భరిస్తూ ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడి భారీగా వచ్చిందని, కానీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతుల పంటకు సరైన ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీ పడబోదన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలపై కూడా సీఎం స్పందించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా అక్కడి హామాలీలు తిరిగి తమ రాష్ట్రాలకు వెళ్లిపోవడంతో కొంతమేర కార్మికుల కొరత ఏర్పడిందన్నారు. అదేవిధంగా తీవ్ర ఎండల కారణంగా మధ్యాహ్న సమయంలో పనులు సజావుగా సాగడం లేదని తెలిపారు. అయినప్పటికీ కొనుగోలు కేంద్రాల పనితీరుపై తాను నిరంతరం సమీక్ష చేస్తున్నానని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ అందిస్తూ రైతులకు అదనపు మద్దతు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై కూడా ముఖ్యమంత్రి విస్తృతంగా స్పందించారు. మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయని చెప్పారు. మూసీని పునరుద్ధరిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు నగర సౌందర్యం పెరుగుతుందని, హైదరాబాద్‌ను అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని తెలిపారు.

మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న నిర్వాసితులపై కూడా సీఎం భరోసా ఇచ్చారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగానే వారికి నివాసాలు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదన్నారు. ప్రాజెక్టు ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యలో సంస్కరణలపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందిస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యం, చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ విద్యా రంగంలో నూతన మార్పులు తీసుకొస్తున్నామని వెల్లడించారు. ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నాయకులను కోరారు. ఇదిలా ఉండగా, సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన 8 వేల స్వయం సహాయక మహిళా సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేయడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, పలువురు ఎమ్మెల్యేలు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారత, రైతు సంక్షేమం, కార్మిక హక్కులు, ప్రభుత్వ విద్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని ఈ సమావేశాలు, కార్యక్రమాలు స్పష్టం చేశాయి.

# ఇదేనా ప్రజా పాలన?

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ హయాంలో పేదల కోసం తెచ్చిన 108 అంబులెన్స్, పరమపద వాహనాలను నిర్వీర్యం చేశారని మండిపడుతూ.. ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే అత్యవసర సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ప్రజా పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సంరక్షణ వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తమైందని పేద ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాండూరు మరియు భద్రాచలం ప్రాంతాల్లో చోటుచేసుకున్న రెండు వేర్వేరు హృదయవిదారక సంఘటనలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ మేరకు ఆయన చేసిన ట్వీట్ చేశారు.' వికారాబాద్ జిల్లా తాండూరులో ఒక నిరుపేద గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో తల్లడిల్లుతూ అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో విధిలేక ఆమె రైల్వే ప్లాట్‌ఫారమ్‌పైనే బిడ్డకు జన్మనివ్వాల్సి వచ్చింది. ఒక గర్భిణీకి కనీస వైద్య రవాణా సదుపాయం కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట' అని హరీష్ రావు దుయ్యబట్టారు. అలాగే భద్రాచలంలో జరిగిన మరో సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో వ్యక్తి మరణిస్తే మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వగ్రామానికి తరలించేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి యాజమాన్యం కనీసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా సమకూర్చలేదన్నారు. దీనితో ఆ పేద కుటుంబ సభ్యులు తమ బంధువు శవాన్ని భుజాలపైనే మోసుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్‌లు లేవు.. చనిపోయాక కనీస మానవీయ గౌరవంతో తీసుకెళ్లడానికి వాహనాలు లేవని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు 108 అత్యవసర సేవల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మృతదేహాలను ఉచితంగా తరలించేందుకు పరమపద వాహన సేవలను ప్రవేశపెట్టామని హరీష్ రావు గుర్తుచేశారు. నాడు పేదల పాలిట రక్షణ కవచాలుగా ఉన్న ఈ ఉచిత సేవలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్వీర్యం చేసిందని ఆయన ప్రశ్నించారు.

# వడదెబ్బతో ఒక్కరోజే 76 మంది మృతి

మొదటి పేజీ తరువాయి...

**దహేగాం మండలంలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత**

మరోవైపు తెలంగాణలోనూ ఎండల తీవ్రత విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలోనే అత్యధికంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో 46.4 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం తీవ్రంగా ఉంది. వడదెబ్బతో అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 20 మంది చనిపోగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 16 మంది, ఖమ్మం జిల్లాలో 11 మంది, నల్గొండలో 5 మంది, ఆదిలాబాద్‌లో నలుగురు వ్యక్తులు, సిద్దిపేట జిల్లాలో ఇద్దరు మృతిచెందారు. రెండు రాష్ట్రాల్లోనూ రాబోయే మరో మూడు రోజుల పాటు ఎండలు, వడగాల్పుల తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించాయి. తీవ్రమైన వడగాల్పుల దృష్ట్యా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు, తగినన్ని నీళ్ల తీసుకోవాలని అధికారులు ప్రజలను కోరారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన..**

వేసవి కాలంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, నిప్పు రవ్వల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వరుస అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల గీతా కార్మికులకు జీవనాధారమైన ఈత, తాటి వనాలు పూర్తిగా దగ్ధమవుతున్నాయని, కాబట్టి గౌడ సోదరులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్, అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కొలనూరు ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాల వల్ల ఈత వనాలు పూర్తిగా కాలిపోయి, ఆయా గౌడ కుటుంబాలకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని మంత్రి గుర్తు చేశారు. ఈత, తాటి చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వాటి సంరక్షణ ద్వారానే గౌడ కుటుంబాల జీవనోపాధిని రక్షించగలమని స్పష్టం చేశారు. ఇలాంటి అగ్నిప్రమాదాలను నివారించేందుకు గీతా కార్మికులు గ్రామ స్థాయిలో కలిసికట్టుగా చెట్ల సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈత, తాటి చెట్ల కింద పేరుకుపోయిన ఎండిపోయిన ఆకులు, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లకు నీరు పట్టడం వంటి ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. వీటితో పాటు ఈ వనాల సమీపంలో ఎవరూ బీడీలు, సిగరెట్లు కాల్చకుండా జాగ్రత్తలు పాటించాలని, నిర్లక్ష్యంగా నిప్పు వేయకూడదని హెచ్చరించారు. ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీతా కార్మికులలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని తాను ఇప్పటికే ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు

# ఎల్ అండ్ టీ నుండి హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ -1 టేక్ ఓవర్ కి రూ.13,600 కోట్ల రీ ఫైనాన్సింగ్

మొదటి పేజీ తరువాయి...

దేశ ఆర్థిక వృద్ధికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, నగర వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా మెట్రో కనెక్టివిటీ విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మెట్రో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

రూ.13,600 కోట్ల రీఫైనాన్సింగ్ ద్వారా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, దీని వల్ల ప్రాజెక్టు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం మరింత బలపడుతుందని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ప్రస్తుత రుణ భారం తగ్గడంతో పాటు భవిష్యత్ మెట్రో విస్తరణ ప్రణాళికలకు ఇది దోహదపడుతుందన్నారు. ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్ అండ్ టీ బృందం, హెచ్ఎంఆర్ఎల్ మరియు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు,ప్రాయోజిత పథకాల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) ప్రతినిధి శ్రీ కె.వి.బి. రెడ్డి, సీఎఫ్‌వో శ్రీ ఏ.వి.ఆర్. శ్రీనివాస శర్మతో పాటు ఐఆర్ఎఫ్‌సీ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లార్సెన్ అండ్ టుబ్రో లిమిటెడ్ నుంచి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లోని 100 శాతం వాటాను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎవీ=నా) ద్వారా తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అనంతరం ఈ రీఫైనాన్సింగ్ అమలులోకి వచ్చింది. దీంతో హైదరాబాద్ మెట్రో పూర్తిస్థాయి ప్రభుత్వ యాజమాన్యంలోని వ్యూహాత్మక ప్రజా రవాణా ఆస్తిగా మారింది.

రూ.13,600 కోట్ల ఈ సౌకర్యాన్ని ప్రస్తుత రుణ బాధ్యతలైన నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు మరియు వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్‌కు వినియోగించనున్నారు. దీని ద్వారా ప్రస్తుత రుణదాతలకు క్రమబద్ధమైన ఎగ్జిట్ లభించడంతో పాటు ప్రాజెక్టు ఆర్థిక స్థిరత్వం గణనీయంగా మెరుగుపడనుంది.

ఈ రుణాన్ని 20 సంవత్సరాల కాలపరిమితితో, త్రైమాసిక చెల్లింపుల విధానంలో రూపొందించారు. అధిక వడ్డీ రుణాలను తక్కువ వ్యయంతో కూడిన దీర్ఘకాలిక రూపాయి ఫైనాన్సింగ్‌తో భర్తీ చేస్తున్నారు.

ఈ లావాదేవీకి తెలంగాణ ప్రభుత్వ నిర్బంధ మరియు కచ్చితమైన చెల్లింపు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ మద్దతుతో డైరెక్ట్ డెబిట్ మాండేట్ వంటి బలమైన క్రెడిట్ ఎన్‌హాన్స్‌మెంట్ వ్యవస్థ మద్దతుగా నిలిచాయి.

69.2 కిలోమీటర్ల పొడవుతో మూడు కారిడార్లు, 57 స్టేషన్లతో నిర్మితమైన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 దేశంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేసిన అతిపెద్ద మెట్రో ప్రాజెక్టుల్లో ఒకటి. ప్రస్తుతం ఈ నెట్‌వర్క్ ద్వారా రోజుకు 5 లక్షలకు పైగా ప్రయాణికులు సేవలు పొందుతున్నారు.

ఈ రీఫైనాన్సింగ్ వల్ల హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ఆర్థిక సామర్థ్యం మరింత బలోపేతం కావడంతో పాటు కొత్త కారిడార్లు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ, చివరి మైలు కనెక్టివిటీ వంటి విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుంది. హైదరాబాద్ మెట్రో భవిష్యత్ విస్తరణలకు బలమైన ఆర్థిక పునాది ఏర్పరచడంలో ఈ ఒప్పందం ఒక కీలక మైలురాయిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. సుస్థిరమైన, సమర్థవంతమైన మరియు పర్యావరణహిత ప్రజా రవాణా వ్యవస్థ నిర్మాణంలో ఇది ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

మొదటి పేజీ తరువాయి...

నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా రోజురోజుకు పెరిగిపోతున్న ఇంధన ధరలను తగ్గించి కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావంతో ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు భారీగా పెరిగి రైతులపై సాగు వ్యయం భారమైందని దీనిపై బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి మాత్రమే అనుమతి ఇవ్వగా.. రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా సాగుతోందని స్పష్టం చేశారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం నిరాకరించినా రాష్ట్రం వెనకడుగు వేయలేదన్నారు.రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా సేకరిస్తున్నామని ఎక్కడా కొరత లేకుండా 21 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామని వివరించారు. ఇప్పటివరకు ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 8,749 కోట్ల కనీస మద్దతు ధరను జమ చేసిందని వివరించారు.ఎన్నికల సమయంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 60 ఏళ్లు దాటిన రైతులకు పెన్షన్లు ఇస్తామని చెప్పిన బీజేపీ.. ఆ హామీలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో నల్ల చట్టాల పేరుతో దేశవ్యాప్తంగా రైతులను ఇబ్బంది పెట్టి 700 మంది ప్రాణాలు పోవడానికి కారణమైన బీజేపీకి ఇప్పుడు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. బడా పారిశ్రామికవేత్తల లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ అన్నదాతలకు నయాపైసా రుణమాఫీ చేయకపోవడం కేంద్ర వివక్షకు నిదర్శనమన్నారు. మొక్కజొన్న రైతులకు క్వింటాకు కేవలం రూ. 10 మాత్రమే మద్దతు ధర పెంచి అవమానించినందుకు కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు

# శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందు ఉంచినట్లు ఆయన చెప్పారు.'కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు.

### బహిరంగ నమాజ్,

# జంతు బలి నిషేధం..

లఖ్‌నవూ: దేశవ్యాప్తంగా బక్రీద్(ఈద్ అల్ అధా) వేడుకలకు సన్నాహాలు జరుగుతున్న వేళ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో నమాజ్‌ల నిర్వహణ, జంతుబలిని అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు లఖ్‌నవూలో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం యోగి పలు సూచనలు చేశారు.

ప్రార్థనలు కేవలం మసీదులు, ఈద్గాహ్‌ల పరిధిలోనే జరగాలని.. రోడ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి ఉండదని తెలిపారు. ఒకవేళ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే పరిస్థితి ఉంటే షిఫ్టుల్లో నమాజ్ నిర్వహించాలని సూచించారు. అలాగే.. జంతుబలి విషయంలోనూ కఠిన నిబంధనలు అమలు చేయాలని యోగి సర్కార్ నిర్ణయించింది. బహిరంగ ప్రదేశాల్లో కుర్బానీ పూర్తిగా నిషేధమని, ప్రభుత్వం నిషేధించిన జంతువులను బలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. కుర్బానీ అనంతరం కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, సరైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖను అప్రమత్తం చేశారు సీఎం యోగి. రాష్ట్రంలోని సున్నిత ప్రాంతాలు, ఈద్గాహ్‌లు, మసీదుల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అల్లర్లకు ప్రేరేపించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లే

# దేశంలో ఇంధన సంక్షోభం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ సలహాదారు వీ.హెచ్ మాట్లాడుతూ.. 'దేశంలో సామాన్యుడు ఎక్కడికి వెళ్లినా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం. మోదీ నిర్ణయాల వల్ల ఆయన స్నేహితులు అంబానీ, అదానీ లాభపడుతున్నారు. ప్రధాని మోదీ నిరంతరం జపించే 'సబ్ కా సాత్-సబ్ కా వికాస్' అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది. ఆచరణలో మాత్రం అది 'అందరినీ ఇబ్బంది పెట్టే' విధానంగా మారింది. యుద్ధాన్ని ఆపేందుకు మోదీ ఎందుకు ప్రయత్నం చేయలేదు? మోదీకి ట్రంప్ ఫ్రెండ్ అని అంటారు కదా ట్రంప్‌కి చెప్పి యుద్ధాన్ని ఆపవచ్చు కదా. దేశ ఆర్థిక పరిస్థితి కుంగి పోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో ఎలా గెలవాలో తెలిసిన అమిత్ షాకి ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదా?" అని అన్నారు.

# పిల్లాయిపల్లిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

మొదటి పేజీ తరువాయి...

**మండలంలో ఎన్ని బెల్ట్ షాపులో..?**

పోచంపల్లి మండలంలో 21 గ్రామాలు, ఒక మున్సిపాలిటీ ఉండగా ప్రతి గ్రామంలోనూ 4 నుండి 5 వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. వైన్స్ దుకాణాల నుంచి మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**యువతపై తీవ్ర ప్రభావం**

గ్రామాల్లో పెరుగుతున్న మద్యం విక్రయాల కారణంగా యువత చెడు మార్గంలోకి వెళ్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీలు మద్యానికి బానిసై కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని మహిళలు వాపోతున్నారు. "రెక్కాడితే గానీ డొక్కాడని కూలీల జీవితాలను మద్యం నాశనం చేస్తోంది" అంటూ స్థానిక మహిళలు బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పోలీసులు, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ బెల్ట్ షాపులపై పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తల సహకారంతో గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉందని ముద్దగోని సతీష్ గౌడ్ పేర్కొన్నారు.

# ఐకెపి, వివోఏ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె



రుద్రంగి, మే 25, (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణలో వేతనాలు పదోన్నతులు, ఉద్యోగ భద్రత వంటి ప్రదాన డిమాండ్ల సాదన కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఐకెపి, వివోఏ ( విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) లు మండలకేంద్రంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. వివోఏ ల కనీస వేతనాన్ని రూ.20 వేలకు పెంచాలని, వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని, అర్హులైన వివోఏ లకు సీసీలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని, అలాగే వివోఏ లకు రూ.20 లక్షల ప్రమాద భీమాతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణ కోసం ట్యాబ్ల సౌకర్యం కల్పించాలని, వయోపరిమితికి సంబంధించిన జీవో నంబర్ 58 ని సవరించాలని కోరుతూ వీవోఏ ల సమస్యల పరిషారానికై జేఏసీ చేపట్టిన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిషరించాలని వారు కోరారు.

# దశలవారీగా సిసి రోడ్లు

## మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మైలారపు లింబాద్రి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే25 (ప్రజా కలం)

దశలవారీగా అన్ని వార్డులలోని ప్రధాన రోడ్లను సిసి రోడ్లుగా తీర్చిదిద్దుతామని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశంను సోమవారం నిర్వహించారు. సమావేశంలో 29 అంశాలను పొందుపరచగా, అ అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా కొందరు కౌన్సిల్ సభ్యులు అన్ని వార్డులలో అవసరం ఉన్న చోట సి.సి. రోడ్లను వెంటనే నిర్మించాలని విన్నవించగా, చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ దశలవారీగా సి.సి రోడ్ల నిర్మాణం చేపడతామని వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, డి. ఇ.ఇ నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి, టి.పి.ఓ రాజేంద్రప్రసాద్, ఆర్.ఓ. మిర్జా అజ్మతుల్లాబేగ్, జె.ఎ.ఓ రమేశ్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, రాజ్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న ముదిరాజ్ ఆత్మవలోకన సమావేశం

## - చలో హైదరాబాద్ హక్కుల సాధనే లక్ష్యంగా భారీ కార్యాచరణ



పెద్దపల్లి,మే 25: ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాల్లో సముచిత వాటా లేక వెనుకబడుతున్న ముదిరాజ్ సమాజాన్ని ఏకం చేసే లక్ష్యంతో ఈ నెల 26న హైదరాబాద్లోని జలవిహార్ వేదికగా ఆత్మవలోకన సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ ముదిరాజ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జరగనున్న ఈ కీలక సదస్సు కోసం పెద్దపల్లిలో సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారిగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మేధావులు, ఉద్యోగులు ఒకే వేదికపైకి రానున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు,ముదిరాజులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సమీక్షించడంతో పాటు,రాజకీయంగా దక్కాల్సిన వాటా కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడం ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ముదిరాజ్ జాతిని విద్యా, వ్యాపార,రాజకీయ రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ సమావేశం ఒక దిక్సూచిలా నిలుస్తుందని,భవిష్యత్తు కార్యాచరణపై ఇక్కడ కీలక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు భూతగడ్డ సంపత్,జిల్లా అధ్యయన వేదిక అధ్యక్షులు గరిగంటి నరసింహారాజు,పట్టణ అధ్యక్షులు నూనె పరమేశ్వర్,మాజీ ఎంపీపీ ముత్యాల రాజయ్య,గుర్రాల లింగమూర్తి, గోస్కుల లింగయ్య,గుండా లక్ష్మణ్,రేగుల రాజమల్లు,భూతగడ్డ రాకేష్,తాళ్ల కళ్యాణ్,నక్క సతీష్,భూతగడ్డ తిరుపతి,భూతగడ్డ అజయ్,జక్కుల చంద్రమౌళి,భూతగడ్డ మధు,పిడుగు శ్రీనివాస్, సంపత్,శిరవేణ వేణు,పెయ్యల కనకయ్య,పొలుదాసరి ప్రభాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీదేవి చౌడలమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి మే 25 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం శ్రీ దేవి చౌడలమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ జాతర ఉత్సవాలకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ఏ ఎం సి చైర్మెన్ భీమా సంతోష్, పురపాటి రాజి రెడ్డి, ముస్కూ నిశాంత్ రెడ్డి, కిష్టం పేట రమేష్ రెడ్డి, శైలెందర్ రెడ్డి లంబ లక్ష్మణ్,నల్ల నరసింహ రెడ్డి,శనిగరపు మల్లేశం,పొన్నం రఘుపతి గౌడ్ , కొమురయ్య యాదవ్,మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ప్రయోజనాలే ధ్యేయం

## రూ.14.38 కోట్లతో నూతన గోదాము: శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణ రావు



ఎద్దపల్లి,మే25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండే ప్రాంతమని, ప్రతినిత్యం రైతు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో రూ.14 కోట్ల 38 లక్షల నిధులతో నూతనంగా చేపట్టనున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావుతో కలిసి ఆయన ఘనంగా శంకుస్థాపన మరియు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో సరైన గోదాములు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని,మన ప్రాంతంలో వరి,మొక్కజొన్న పంటలు విపరీతంగా పండటంతో మార్క్ ఫెడ్ ద్వారా మక్కలను కొనుగోలు చేసి నిల్వ చేసుకునేందుకు ఈ నూతన గోదామును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇదే గ్రామంలో కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో త్వరలోనే మరో 14 వేల మెట్రిక్ టన్నుల గోదాముకు కూడా శంకుస్థాపన చేయనున్నామని, రాబోయే రెండున్నరేళ్లలో నియోజకవర్గం లో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను నిర్మించడమే లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో గత వేసంగిలో 1,92,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రాగా,ఈ సీజన్లో రెండు లక్షల మెట్రిక్ టన్నులు దాటనుందని,శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు సమృద్ధిగా రావడం వల్లే లక్షా 30 వేల ఎకరాలకు నేరుగా, చెరువులు,కుంటల ద్వారా మరో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని వివరించారు. పెద్దపల్లి రైతుల అధిక దిగుబడులకు నిదర్శనం వారికి అందుతున్న ప్రభుత్వ బోనస్సేనని, 2024లో నియోజకవర్గానికి రూ.90 కోట్లు, ఈసారి సన్న వడ్లకు రూ.88 కోట్ల బోనస్ లభించిందని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే రైతులు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులతో పాటు తాను అవగాహన కల్పిస్తున్నామని,ఇందులో భాగంగానే 25 వేల ఎకరాల్లో మొక్కజొన్నలు సాగు చేసి రికార్డు దిగుబడులు సాధించామని చెప్పారు. తాను కూడా స్వయంగా మూడు ఎకరాలలో పామాయిల్ తోట పెట్టబోతున్నానని, నియోజకవర్గంలో పామాయిల్ సాగును 2వేల ఎకరాల వరకు విస్తరించడంతో పాటు డిమాండ్ ఉన్న కూరగాయలు,పప్పు దినుసులు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలపై మండిపడుతూ గత ప్రభుత్వంలో మక్కలు కొన్న దాఖలాలే లేవని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 చొప్పున కొంటుంటే బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక రైతులను రెచ్చగొడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర,ఛత్తీస్గఢ్ లాంటి డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల రైతులు తమ మొక్కజొన్నలను అమ్ముకోలేక తెలంగాణకు తెచ్చి అమ్ముకుంటున్నారంటేనే ఎక్కడ రైతులు గోసపడుతున్నారో బీజేపీ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. పేపర్ మీద మద్దతు ధర పెంచే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని,స్వయంగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు రసాయనిక ఎరువులు కేంద్రమే ఇస్తుందని ఒప్పుకున్నందున,ఇక్కడ డ్రామాలు ఆడే బదులు కేంద్రం నుండి రాష్ట్రానికి అధికంగా ఎరువులు తీసుకురావాలని సవాలు విసిరారు. అలాగే రాబోయే వర్షాకాలం దృష్ట్యా చెరువులు, కుంటల్లో నుండి నీటిని అనవసరంగా తీయకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను జైలుకు తరలింపు

## - పట్టుబడిన వ్యక్తుల పట్ల కఠిన చర్యలు
## - మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు
## - వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్

వెల్గటూర్, మే 25 : ( ప్రజా కలం ప్రతినిధి )

గిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు, ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నర్సింహరెడ్డి ఆధ్వర్యం లో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తో కలిసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనికిలో ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన మోతే శేఖర్, గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన బత్తిని కృష్ణా రెడ్డి, వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ముచ్చెర్ల నాగరాజు అనువారు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం లో పట్టుబడడం తో వెల్గటూర్ పోలీసు వారు పరీక్ష చేసి గౌరవ ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జానకి ముందు హాజరు పరచగా, మేజిస్ట్రేట్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి కృష్ణా రెడ్డి, నాగరాజు లకు 5 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ, శేఖర్ కు మూడు రోజుల జైలు శిక్ష విధించినారు.

మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని జగిత్యాల సబ్ జైలు కు తరలించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడుపరాదని, సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని అతివేగం నివారించడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసు కుంటామని ఎస్సై తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవ గాహన ఏర్పాటు చేసుకోవాలని వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

# ఖాజా మొయినుద్దీన్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

## - నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, మే 25 (ప్రజాకలం) : న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ హత్య అత్యంత దారుణమైన, అమానుష ఘటన అని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆవేదన వ్యక్తం చేశారు. కోరుట్లలో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం చేయాల్సిన ఒక న్యాయవాదిని నడిరోడ్డుపై హత్య చేయడం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారిపోయాయో స్పష్టంగా చూపిస్తోందన్నారు.

ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్న ఆయన, హత్య వెనుక ఉన్న అసలు నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ అండలు, అధికార ప్రభావాలు ఉన్నా కూడా వారిని వదిలిపెట్టకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు నడిపించి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డాక్టర్ రఘు అన్నారు. ఒక న్యాయవాదికే రాష్ట్రంలో రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటనే ఆందోళన ప్రతి ఒక్కరిలో వ్యక్తమవుతోందన్నారు. పోలీసులు ఈ కేసును సాధారణ ఘటనగా కాకుండా అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పూర్తి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన కోరారు. ఖాజా మొయినుద్దీన్ కుటుంబానికి న్యాయం జరిగేలా, నిందితులు ఎంత పెద్దవారైనా చట్టం ముందు తలవంచేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డాక్టర్ రఘు డిమాండ్ చేశారు.

# మెట్ పల్లిలో అగ్నిప్రమాదం

## సమయస్ఫూర్తితో తప్పిన భారీ ప్రమాదం



మెట్పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే25 (ప్రజాకలం) పట్టణంలోని 3వ వార్డులో అగ్ని ప్రమాదం సంభవించింది అయితే స్థానిక కౌన్సిలర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్ల మంటలు విస్తరించకుండా ప్రమాదాన్ని నిలువరించారు. వివరాల్లోకి వెళితే మెట్ పల్లి పట్టణంలోని 3వ వార్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మెల్ల మెల్లగా ఆ మంటలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురి అయ్యారు. మంటలకు సంబంధించి సమాచారం అందుకున్న 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేశ్ వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు.

మంటల తీవ్రతను గమనించిన ఆయన వెంటనే ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. అయితే, అక్కడ ఫైర్ ఇంజన్ అందుబాటులో లేదని తెలియడంతో నరేశ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ప్రమాదం మరింత విస్తరించకుండా ఉ ఒడేందుకు తనవంతు ప్రయత్నంగా వాటర్ ట్యాంకర్లను తెప్పించారు. స్థానికుల సహకారంతో స్వయంగా మంటలను ఆర్పివేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కౌన్సిలర్ నరేష్ సమయస్ఫూర్తితో వ్యవహరించి భారీ నష్టాన్ని నిలువరించారు. కాగా కౌన్సిలర్ నరేష్ స్పందించిన తీరును పలువురు స్థానికులు అభినందించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ



పెద్దపల్లి,మే 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఒక కలెక్టర్ సూచించారు. గోదావరిఖని చెందిన సువర్ణ గోదావరిఖని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ద్వారా పేషంట్ కేర్ విభాగం క్రింద తనకు పని చూపించినప్పటికీ 15 రోజులలో తొలగించారని తనకు పని తిరిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శశిరేఖ సేవాతత్పరత అభినందనీయం

## - ప్రజల దాహార్తిని తీర్చిన మజ్జిగ పంపిణీ

పెద్దపల్లి మే 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఒకటవ వార్డు సభ్యురాలు భూపెల్లి శశిరేఖ-గణపతి ఆధ్వర్యంలో శనివారం ప్రజల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆరే సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందల సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఎండ తీవ్రత రోజురోజుకూ మితిమీరిపోతుండటంతో,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో,ఎండల బారిన పడకుండా గ్రామంలోని కాలనీల ప్రజలు,బాటసారులు, వాహనదారులు మరియు ఉపాధి హామీ కార్మికులకు ఉపశమనం కలిగించేందుకు ఆమె స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా భానుడి భగభగలకు అల్లాడుతున్న తరుణంలో,వార్డు సభ్యురాలు శశిరేఖ-గణపతి గారు స్పందించి ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని కొనియాడారు. కేవలం ఓట్లు వేయించుకోవడమే కాకుండా,ప్రజా ప్రతినిధిగా ఎల్లవేళలా వార్డు ప్రజల ఆరోగ్యం మరియు వారి కనీస అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ఆమె సేవాతత్పరతను స్థానికులు ఎంతగానో ప్రశంసించారు. రానున్న రోజుల్లో కూడా ఇటువంటి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంల నీలి సతీష్,బూరుగు రాములు,రేవెల్లి ఉమా-సాగర్,నీలి శ్రీను, మిట్టపెల్లి శ్రీహరి,తోట తిరుపతి,రాపెల్లి సంతోష్,పిడుగు లక్ష్మణ్,భూపెల్లి రాజేందర్,గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం
మంగళవారం, మే 26, 2026

## మళ్లీ తెరపైకి డీలిమిటేషన్...

నియోజకవర్గాల పునర్విభజనపై చిదంబరం చేసిన ట్వీట్‌పై స్పందించిన ఏపీ మంత్రి నారా లోకేష్‌కు.. తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగ సంబంధిత ఆందోళనలకు రాజకీయ నాటకాలతో కాదు, రాజ్యాంగబద్ధమైన సమాధానాలతోనే స్పందించాలని చురకలు అంటించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా రాజ్యాంగబద్ధమైన హామీ ఉండాలని గతంలో చంద్రబాబు చెప్పిన రక్షణ ఎక్కడ అంటూ లోకేష్‌ను పొంగులేటి ప్రశ్నించారు. కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం.. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ మధ్య ఎక్స్‌లో మాటల యుద్ధం జరుగుతోంది. ఈ క్రమంలోనే చిదంబరం చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ.. నారా లోకేష్ చేసిన ట్వీట్‌కు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాజ్యాంగ అంశాలకు రాజకీయాలతో కాకుండా.. రాజ్యాంగబద్ధంగానే స్పందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు సమాధానంగా సుదీర్ఘంగా ట్వీట్ చేశారు. అందులో కొన్ని గణాంకాలతో కూడిన ఫోటోను కూడా జత చేశారు.ప్రియమైన లోకేష్ గారు అంటూ ట్వీట్‌ను మొదలుపెట్టిన మంత్రి పొంగులేటి.. డీలిమిటేషన్ బిల్లు-2026లో దామాషా లెక్కల ప్రకారం సీట్ల పెంపునకు సంబంధించిన చట్టబద్ధ హామీ ఎందుకు లేదని ప్రశ్నించారు. చట్టంలో ఎలాంటి రక్షణ కల్పించకుండా బీజేపీ నాయకుల మాటలను మాత్రమే దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు నమ్మాలని నిలదీశారు. ఎన్నో ఏళ్ల హామీలు, భరోసాలతో చివరికి మోసపోయిన తర్వాత కూడా.. కేవలం మాటలనే దక్షిణాది ప్రజలు ఎలా విశ్వసిస్తారని పేర్కొన్నారు.జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుందని ఈ బిల్లులో స్పష్టంగా పేర్కొన్నారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఈ రకంగా డీలిమిటేషన్ ప్రక్రియను అమలు చేస్తే లోక్‌సభలో తెలంగాణ వాటా ప్రస్తుతం 3.13 శాతం ఉండగా.. అది సుమారు 2.85 శాతానికి కు పడిపోయే అవకాశం ఉందని తెలిపారు. దీంతో తెలంగాణ 2, 3 లోక్‌సభ సీట్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ వాటా 4.6 శాతం నుంచి సుమారు 4.1 శాతానికి తగ్గి.. 4, 5 సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. సమర్థవంతంగా జనాభా నియంత్రణను అమలు చేసిన రాష్ట్రాలకే ఈ పరిస్థితి ఎదురవుతోందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీతో పాటు దక్షిణాది ప్రజలు కూడా పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నారని.. కానీ మీరు మాత్రం ఆ సమస్యను కావాలనే విస్మరిస్తున్నారని లోకేష్‌కు గుర్తు చేశారు. ప్రస్తుతం అనధికారికంగా చర్చిస్తున్న 50 శాతం సీట్ల పెంపు మోడల్ అమలు చేసినా.. ఉత్తర, దక్షణాది రాష్ట్రాల మధ్య అసమానతలు మరింత పెరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 80 నుంచి 120కు పెరిగితే.. తెలంగాణలో 17 నుంచి 26కు.. ఏపీలో 25 నుంచి 38కు మాత్రమే పెరుగుతాయని తెలిపారు. దీంతో యూపీ-తెలంగాణ మధ్య ప్రస్తుతం ఉన్న 63 సీట్ల తేడా 94 సీట్లకు పెరుగుతుందని గుర్తు చేశారు. ఇక యూపీ-ఏపీ మధ్య వ్యత్యాసం 55 నుంచి 82 సీట్లకు చేరుతుందని తెలిపారు. ఇలా చేయడం వల్ల ఉత్తరాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో మరింత రాజకీయ ఆధిపత్యం లభిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.అదే 50 శాతం పెంపు మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేస్తే.. దక్షిణాదిన ఉన్న 5 రాష్ట్రాలకు కలిపి సుమారు 66 మాత్రమే అదనపు సీట్లు వస్తాయని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గణాంకాలు వెల్లడించారు. అదే సమయంలో ఉత్తరాదిన మరీ ముఖ్యంగా హిందీ బెల్ట్ రాష్ట్రాలకు దాదాపు 142 అదనపు సీట్లు లభిస్తాయని.. ఈ పెరుగుతున్న అసమానతే అసలు సమస్య అని తెలిపారు. జనాభా నియంత్రణ, మెరుగైన పాలన, ఆర్థికాభివృద్ధి, దేశ ఆర్థిక వ్యవస్థకు అధికంగా సహకరించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షించకూడదని పొంగులేటి పేర్కొన్నారు.ఐదు దక్షిణాది రాష్ట్రాలు కలిపి దేశ జీడీపీలో సుమారు 31 శాతం నుంచి 33 శాతం వరకు వాటా కల్పిస్తున్నాయని.. కేంద్ర ప్రభుత్వ ఖజానాకు కూడా అధికంగా ఆదాయాన్ని అందిస్తున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. అయినప్పటికీ కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభిస్తున్న కేటాయింపులు తక్కువగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ తప్పనిసరి అయితే.. ప్రాతినిధ్యాన్ని కేవలం జనాభా ఆధారంగా మాత్రమే నిర్ణయించకూడదని.. ఆర్థిక సహకారం, అభివృద్ధి సూచికలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 24 శాతం స్థానంలో.. దక్షిణాది రాష్ట్రాల జీడీపీ వాటాకు అనుగుణంగా లోక్‌సభలో కనీసం 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని పొంగులేటి డిమాండ్ చేశారుదక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా పక్కనబెట్టడం కాదని.. న్యాయమైన ప్రాతినిధ్యం లభించాలని తేల్చి చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలతో సంపూర్ణ ఏకాభిప్రాయం వచ్చిన తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా 2001లో చంద్రబాబు నాయుడు.. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని రక్షించేందుకు చట్టంలో రాజ్యాంగబద్ధమైన హామీ ఉండాలని తేల్చి చెప్పారని.. అది కూడా కేవలం మాటల భరోసాలు సరిపోవని స్వయంగా ఆయనే చెప్పారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. అయితే ఆ రక్షణ డీలిమిటేషన్ బిల్లు-2026లో ఎక్కడ ఉందని లోకేష్‌కు మంత్రి పొంగులేటి సూటి ప్రశ్న వేశారు.

## కొత్తపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్
# క్రికెట్ పోటీలు ప్రారంభం

### - క్రికెట్ పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి

ఎండపల్లి, మే 25 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ క్రీడాకారులు గ్రామస్తుల తో కలిసి సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని మహేందర్ రెడ్డి అన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వం తో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని అలాగే సామాజిక సేవా భావాలు అలవాటు అవుతాయని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ పోటీలు నేటి నుంచి మూడు రోజుల పాటు గ్రామం లో అట్టహాసంగా కొన సాగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి గెలిచిన విజేతలకు 5000 వేల రూపాయలు, రెండో స్థానంలో నిలిచిన విజేతలకు



3000 బహుమతులు అంద జేస్తామని జీరెడ్డి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు, వార్డు సభ్యులు, శ్యామల, స్వప్న, రమేష్, రవి, రాయమల్లు బక్కయ్య, యాదగిరి, మాజీ సర్పంచ్ రాజేశం, మాజీ ఉప సర్పంచ్ భూమయ్య, గ్రామ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నట్లు గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు.

## పాలకవర్గం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం



రుద్రంగి, మే 25, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని పలు వీధులు, వాడలలో మురుగు కాల్వలు చెత్తతో మూసుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జేసిబి యంత్రాల సహాయంతో డ్రైనేజీలను ప్రత్యేకంగా శుభ్రం చేయించారు. గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్‌లు స్వయంగా అక్కడే ఉండి శుభ్రత పనులను పర్యవేక్షిస్తూ కార్మికులకు సూచనలు చేశారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామ పంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందని సర్పంచ్ బుర్ర శంకర్ పేర్కొన్నారు. ప్రతి వీధిలో పరిశుభ్ర వాతావరణం ఉండేలా నిరంతరం చర్యలు కొనసాగిస్తామని ఉప సర్పంచ్ దాసరి అశోక్ తెలిపారు. గ్రామంలో చేపట్టిన ఈ శుభ్రత కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా వారోత్సవాలు

గొల్లపల్లి మే 25 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం తిర్మలాపూర్, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మహిళా వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిశోర బాలికలకు గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, న్యూట్రి గార్డెన్ ఇండ్లలో పెంచుకోవాలని సూచించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ కిశోర బాలికలు రక్తహీనత రాకుండా సమతుల్య ఆహారము మొలకెత్తిన గింజలు తాజా ఆకుకూరలు కూరగాయలు పండ్లు,గుడ్లు తీసుకోవాలన్నారు.గర్భవతులు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పిల్లలకు అనారోగ్యకరమైన ఆహారం వల్ల కలిగే నష్టాలను వివరించారు.పిల్లకు పౌష్టిక ఆహారం అందించడం వల్ల వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని పిల్లలకు సరైన ప్రోటీన్స్



ఉండే ఆహారాలను అంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కాషా అంజలి, సల్లూరి శోభన్, సూపర్వైజర్ లు జానకి, జ్యోతి,ఏఎన్ఎం లు లక్ష్మి,పుష్ప, అంగన్వాడి టీచర్స్ లాల్బి, హరిత,రమాదేవి, తిరుమల,రమాదేవి, రాజేశ్వరి ,గడ్డం కవిత,ఏలేటి లావణ్య, ఆయాలు ఆశ వర్కర్స్ పిల్లల తల్లిదండ్రులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో రోడ్డు పక్కనే చెత్త కుప్పలు..

### - వాకింగ్‌కు వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

### - మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం









మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, మే 25 (ప్రజాకలం): మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డులో రోడ్డు పక్కనే చెత్తాచెదారం, చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడేస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వెల్లుల్ల రోడ్డులో రహదారి పక్కనే చెత్త పేరుకుపోవడంతో ఆ ప్రాంతం అసహ్యకరంగా మారింది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఆరోగ్య పరిరక్షణ కోసం వాకింగ్‌కు వెళ్లే మహిళలు, వృద్ధులు, యువకులు దుర్వాసనతో పాటు రోడ్డుపై పడేసిన చెత్త కారణంగా ఇబ్బందులు పడుతున్నారు.

చెట్ల కొమ్మలు, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్డుపైనే ఉండటంతో నడిచే వారికి ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు కూడా రోడ్డుపై ఉన్న చెత్తను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పక్కనే రోజురోజుకు చెత్త పేరుకుపోతున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తిరిగే ప్రాంతంలోనే వ్యర్థాలను పడేయడం వల్ల పరిశుభ్రతకు భంగం కలుగుతోందని విమర్శిస్తున్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వదంతులు నమ్మవద్దు

### మున్సిపల్ కమిషనర్ మైలారపు లింబాద్రి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 25 (ప్రజాకలం) నూతన పింఛన్ల కోసం దరఖాస్తుల



స్వీకరణ అంశంపై వస్తున్న వదంతులు నమ్మవద్దని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి తెలిపారు.మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలోని 26 వార్డులలో నూతన పింఛన్లు కోసం దరఖాస్తు తీసుకుంటున్నట్లు వదంతులు వచ్చాయన్నారు. ఈ వదంతులను పట్టణ వార్డుల ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరుకు సన్నద్ధమైందని కానీ ఇంకా జీవో విడుదల చేయలేదని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పింఛన్లు దరఖాస్తు కోసం జీవో విడుదల చేసిన వెంటనే మున్సిపల్ కార్యాలయం ద్వారా పట్టణ ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులుగాని కౌన్సిలర్స్ నూతన పింఛన్ దరఖాస్తులు తీసుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం నూతన పింఛన్ల జీవో విడుదల చేసిన వెంటనే కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయంలో పింఛన్ దరఖాస్తు తీసుకుంటారని అన్నారు.

## తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### - మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 25 (ప్రజాకలం) పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతల ఆరోగ్య పరీక్షలు, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి సమక్షంలో సీడీపీవో మన్నెమ్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్‌వాడీ అర్బన్ సిబ్బంది సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, అవసరమైన వైద్య సలహాలు, పోషకాహార సూచనలు అందించారు. అదేవిధంగా పోషణ అభియాన్ పై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమంను నిర్వహించారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నూతన వధూవరుల కోసం ప్రత్యేకంగా పోషకాహార వంటకాల తయారీ కార్యక్రమం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో పాల్గొనేవారికి ప్రదర్శించి వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఆరోగ్యం, పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ ను తరలించవద్దు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 25 (ప్రజాకలం)

సాయిరాం కాలనీ నాలుగో వార్డులోని హెల్త్ సెంటర్ ను తరలించవద్దని సోమవారం నాడు మెట్పల్లి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.అనంతరం కాలనీ అధ్యక్షులు ఒంటెల మధు మాట్లాడుతూ నాలుగో వార్డ్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలించవద్దని ఇక్కడ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంతోమంది ప్రజలు ఉన్నారని వారికి ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వల్ల వైద్య సేవలు అందుతున్నాయని వెల్లడించారు. ఇప్పుడు అర్బన్ కాలనీకి తరలించడం వల్ల ఇక్కడి ప్రజలకు వైద్య సేవల విషయంలో నష్టం జరుగుతుందన్నారు. పట్టణంలోని పేద ప్రజలకు సెంటర్ లో ఉందని దీనిని ఎంతో మంది పేదలు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. దీనిని తరలించ వద్దని ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఆర్డీఓ లేనందున కార్యాలయంలో ఉన్న అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ ఉపాధ్యక్షులు రంగు సంపత్ గౌడ్, గంగారెడ్డి, కిరణ్, రమేశ్, మోహన్, జాదల్ కమల, మౌనిక, లక్ష్మీ, రంగు ఇందు, హర్ష, నాగమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్లు వెంటనే అమలు చేయాలన్న ధర్మపురి బార్ అసోసియేషన్

### ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ధర్మపురి, మే 25 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అందరు కలిసి అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్లు వెంటనే అమలు చేయాలని సోమవారం రోజున విధులు బహిష్కరించారు రోజు రోజుకు అడ్వకెట్ల పై జరుగుతున్న దాడులకు నిరసనగా విధులు బహిష్కరించడం జరిగింది మొన్న హైదరాబాదు లో సహచర న్యాయవాది కాజా మొయినుద్దీన్ ను అత్యంత దారుణంగా చంపడాన్ని ఖండిస్తూ సోమవారం రోజున ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో న్యాయవాదుల విధుల బహి ష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్ మాట్లాడుతూ న్యాయవాది మరణానికి కారణమైన బాధ్యుల పై ప్రభుత్వం వెంటనే చట్టపర మైన చర్యలు తీసుకోవాలని బందెల రమేష్ కోరారు ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ కస్తూరి శరత్ కుమార్, సీనియర్ ఈసి మెంబర్ రౌత్ రాజేష్, జూనియర్ ఈసీ మెంబర్ గొంటి కిరీటి తదితర న్యాయవాదులు పాల్గొన్నట్లు ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్ తెలిపారు.



## పేద కుటుంబాలకు భరోసా కల్పించేదే లైఫ్ ఇన్సూరెన్స్..

### - మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్



మల్లాపూర్ మే 25 (ప్రజా కలం ప్రతినిధి )

మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్, కుస్థాపూర్, చిట్టాపూర్ గ్రామాల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ అవసరమని తెలిపారు. అనుకోని ప్రమాదాలు, కుటుంబ పెద్ద మరణం వంటి సందర్భాల్లో కుటుంబానికి అండగా నిలిచేది లైఫ్ ఇన్సూరెన్స్ మాత్రమేనన్నారు. చిన్న మొత్తాల్లో పొదుపు చేస్తూ పాలసీలు తీసుకుంటే భవిష్యత్‌లో మంచి భద్రతతో పాటు పొదుపు అలవాటు కూడా పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో సాయిందర్,డెవలప్మెంట్ ఆఫీసర్స్ నిమిషకవి రాజేష్, ప్రవళిక, లావణ్య, రామ నవీన్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు 2026 ప్రతిభ పురస్కారాలు



ఎండపల్లి, మే 25 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన గొల్లపెల్లి శ్రీజ- -శ్రీశైలం వాసులు కుమార్తె చైత్రాని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600/ 566 మార్కులు సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా గోపా ఆధ్వర్యం లో గౌడ్ ప్రతిభ పురస్కారం అందుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎల్ ఎల్ గార్డెన్స్ లో గౌడ అఫిషియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) ఆధ్వర్యం లో జగిత్యాల జిల్లా జిల్లాలోని గౌడ విద్యార్థులు పదవతరగతి, ఇంటర్ ఫలితాల్లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థుల కు సబ్ కలెక్టర్ రాజా గౌడ్, ఆర్ డి ఓ పులి మధు సూదన్ గౌడు 2026 కు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో గోప అధ్యక్షులు దుర్గపు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారా యణ గౌడ్, గుడాల రాజేష్ గౌడ్, గౌడ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల తర్వాత గురుశిష్యుల కలయిక

### జ్ఞాపకాల జలపాతంలో తడిసిన 1999-2000 బ్యాచ్ మిత్రులు




మే 25 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

కాలగమనంలో దూరమైనా.. పాఠశాల అనుబంధాలు, గురువుల బోధనలు, స్నేహబంధాలు మాత్రం ఎప్పటికీ చెదరవని ఇల్లందలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మరోసారి చాటి చెప్పింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నిర్వహించిన సమావేశం భావోద్వేగ క్షణాలకు వేదికగా నిలిచింది.దాదాపు పాతికేళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఉద్యోగాలు, వ్యాపారాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు చూసుకుని ఆలింగనం చేసుకుంటూ మధురానుభూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. గురువులను చూసిన వెంటనే పలువురు పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనై వారి పాదాలకు నమస్కరించారు. "ఈరోజు మేము ఉన్నత స్థాయిలో నిలబడటానికి మీ బోధనలు, క్రమశిక్షణే కారణం" అంటూ కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రేమాభిమానాలకు ఉపాధ్యాయులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు.పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గది జ్ఞాపకాలు, స్నేహబంధాల మధురానుభూతులను గుర్తుచేసుకుంటూ నవ్వులు పూశాయి. అనంతరం పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణాలను పరిచయం చేసుకున్నారు. ఉపాధ్యాయులకు శాలువాలు, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రూప్ ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురుశిష్య బంధానికి, చిరస్థాయి స్నేహానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న ప్రతి ఒక్కరి మనసులో చిరస్మరణీయ ముద్ర వేసింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పిట్టల రాజు, బొమ్మెర రాజు కేదారి,ఈ కేదారి, తుళ్ల సంపత్ తుమ్మల బుచ్చన్న రాజేందర్ అయితే బాబు ఎస్ నాగరాజు మూల విశ్వేశ్వర్ ప్రవీణ్ రెడ్డి, ఆబర్ల రవి కుమారస్వామి మైదం రాధిక పోశాల స్వప్న వరిచెర్ల సప్న కళ్యాణి శిరీష రమాదేవి గాయత్రి రజిత రజిని మధురత బాబు అశోక్ బాలరాజు బద్రు లు, ఉపాధ్యాయులు, జయపాల్ రెడ్డి సూర్యనారాయణ లక్ష్మీనారాయణ రమేష్ బాబు ప్రకాష్ రావు రామచంద్రారెడ్డి అందే సోమయ్యలు, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బకాయిలు వెంటనే చెల్లించాలి

### - మెట్‌పల్లి డిపో ఎదుట విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, మే 25 (ప్రజాకలం) : ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సారధ్య కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మెట్‌పల్లి డిపో ఎదుట విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గట్ల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఆర్‌పీఎస్-2017 ఆరియర్స్‌తో పాటు ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 35 నుంచి 40 సంవత్సరాలు ఆర్టీసీలో సేవలందించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం రావాల్సిన బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 సెప్టెంబర్ నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇప్పటివరకు చెల్లించలేదని, 2025లో రిటైర్ అయిన వారికి సెటిల్‌మెంట్ సాలరీలు కూడా అందలేదని పేర్కొన్నారు. అలాగే పీఎఫ్‌కు సంబంధించిన డీడీలు చెల్లించకపోవడంతో పలువురికి పీఎఫ్ పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. పెన్షన్ పత్రాలు తిరస్కరణకు గురైన వారికి కూడా డీడీలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు. విశ్రాంతి ఉద్యోగులకు మెడికల్ సౌకర్యాలు సక్రమంగా అందించడం లేదని, లగ్జరీ బస్సుల్లో ప్రయాణ అనుమతులు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సుదర్శన్, సురేష్, రాజేష్, ప్రభాకర్, కేవన్ రావు, నర్సింగ్ రావు, శంకర్, శ్రీనివాస్, గంగాధర్, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డగా మారిన మెట్ పల్లి మున్సిపాలిటీ

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్

### - మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి కౌన్సిలర్ల నేతల ధర్నా



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 25 (ప్రజాకలం) మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న పట్టించుకోకపోవడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి మెట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షులు ధోనికేల నవీన్ మాట్లాడుతూ అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని 2023 24 సంవత్సరంలో జరిగినా క్రీడా మైదానాల అవినీతిపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరపాలని హరితహారం పేరుతో లక్షల రూపాయల కుంభకోణం జరిగిన కూడా పట్టించుకోవడంలేదని ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ క్రీడ మైదానాల ను ఏర్పాటు చేసి 25 లక్షల కుంభకోణం జరిగిన కూడా అధికారులు చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. శానిటేషన్ లో అవినీతి కూరుకుపోయిన పాలకవర్గం ఎందుకు చర్యలు చేసుకోవడం లేదో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణ లపై కమిషన్ల కక్కుర్తి పడుతున్న అధికారులపై నిఘా పెంచాలని డిమాండ్ చేశారు మునిసిపల్ అధికారుల ఇళ్లపై సోధాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మెట్ పల్లి పట్టణ పరిశుభ్రతపై అలసత్వం వహిస్తూ తు తూ పారిశుభ్రత పనులను పట్టించుకోని అధికార యంత్రాంగంపై అధికారుల చర్యలు నామ మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్లో బిజెపి కౌన్సిలర్లు ఆందోళన చేపట్టి వాకౌట్ చేసి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, బిజెపి కౌన్సిలర్లు దొనికె ల శిరిశ నవీన్, బోడ్ల వసుధ, నాగేశ్, కుడుకారపు దివ్య కిషోర్, కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్, బిజెపి నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, తిరుసుల్లా అర్జున్. కొయ్యల లక్ష్మణ్, లక్ష్మీపతి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రధానం

### - యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదగాలి: మార్నేని రవీందర్‌రావు
### - క్రికెట్ టోర్నీ విజేతలకు నగదు బహుమతుల ప్రదానం
### - విన్నర్స్‌కు రూ.25 వేలు, రన్నర్స్‌కు రూ.10 వేలు, ప్రోత్సాహకంగా రూ.5 వేలు
### - క్రీడలకు అన్ని విధాల సహకారం అందిస్తాం: ఎస్ఐ పస్తం శ్రీనివాస్

మే 25 ప్రజాకలం ప్రతినిది: (హన్మకొండ /ఐనవోలు)

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలు ఉత్సాహభరితంగా ముగిశాయి. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు విజేత జట్లకు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. విన్నర్స్ జట్టుకు రూ.25,000, రన్నర్స్ జట్టుకు రూ.10,000, ప్రోత్సాహక బహుమతిగా రూ.5,000 నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. గతంలో ఐనవోలులో మల్లికార్జున టీమ్ క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, అప్పట్లో యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా గ్రామంలో క్రీడా చైతన్యం పెరిగిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేటి యువత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగడం ఆనందదాయకమని పేర్కొన్నారు.క్రీడలు కేవలం వినోదానికే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రారంభమైన ఈ తరహా పోటీలు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే వేదికలుగా మారాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌లో విజయం సాధించలేకపోయిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా మరింత పట్టుదలతో సాధన కొనసాగించాలని, ఓటమిని విజయానికి తొలి మెట్టుగా భావించాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగిన వారే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.



అనంతరం ఎస్ఐ పస్తం శ్రీనివాస్ మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ముఖ్యంగా క్రీడాకారుల కోసం మైదానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన జంపాల సాయిలు, తాగునీటి ఏర్పాట్లు చేసిన గడ్డం శ్రీనును ప్రత్యేకంగా ప్రశంసించారు. మండలంలో ఎక్కడ క్రీడా పోటీలు నిర్వహించినా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. క్రీడా మైదానాల అభివృద్ధి, పరిశుభ్రత కోసం అవసరమైన యంత్రాలు, సదుపాయాల కల్పనకు సహకరిస్తానని ప్రకటించడంతో యువత హర్షం వ్యక్తం చేసింది.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దాతలు, అధికారులు కలిసి ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. క్రీడా పోటీలు యువతలో ఐక్యత, స్నేహభావం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు సర్పంచ్ గడ్డం రఘువంశీ, ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడా మైదానం యువత కేరింతలు, చప్పట్లతో మార్మోగిపోయింది. విజేతలకు బహుమతులు అందజేసిన సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్ బాబు

### తాడిచెర్ల నిర్వాసితుల పరిహారం కోసం రూ. 261 కోట్లు విడుదల

### మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు - భూ నిర్వాసితుల ఆర్గనైజింగ్ సెక్రటరీ తాండ్ర మల్లేష్



మల్హర్, మే 25 ప్రజాకలం ప్రతినిధి: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో తాడిచర్ల ఓపెన్ కాస్ట్ డేంజర్ జోన్ భూనిర్వాసితుల పరిహారం కోసం రూ. 261 కోట్ల నిధులు విడుదలయ్యాయని భూ నిర్వాసితుల ఆర్గనైజింగ్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకుడు తాండ్ర మల్లేష్ తెలిపారు. ఈ నిధులు కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ఖాతాలో జమయ్యాయని, నేడు మంగళవారం ఈ నిధులను చెక్కు ద్వారా భూపాలపల్లి కలెక్టర్ ఖాతాకు బదిలీ అవుతాయని పేర్కొన్నారు. ఈ నిధులతో డేంజర్ జోన్ ప్రజల కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తాడిచర్ల నిర్వాసితుల పక్షాన నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్లు పట్టివేత

మల్హర్, మే25 ప్రజాకలం ప్రతినిధి : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని మానేరు నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను కొయ్యూరు పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మానేరు రివర్ పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే ముందస్తు సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, వాటిపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో కొయ్యూరు ఎస్ఐ నరేష్, ఎస్ఐ రజన్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతు... ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.

## స్త్రీల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది

### -రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ అవసరం: కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి
### -ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపు.



మే 25 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్)

స్త్రీలలో రక్తహీనత సమస్య లేకుండా ఉండేలా ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, మహిళల కోసం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తే సమయానికి చికిత్స అందించి ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.స్త్రీలలో రక్తహీనత అధికంగా ఉండడం వల్ల అనేక రకాల వ్యాధులకు గురయ్యే ప్రమాదం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కుటుంబం ఆరోగ్యపరంగానే కాక ఆర్థికపరంగానూ బలోపేతం అవుతుందని చెప్పారు.

ప్రతి మంగళవారం జిల్లాలో నిర్వహిస్తున్న "ఆరోగ్య మహిళ" క్లినిక్‌లకు మహిళలు తప్పనిసరిగా హాజరై రక్తహీనత, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు, ఊబకాయం, గర్భ సంబంధిత సమస్యలపై పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సలహాల మేరకు చికిత్సలు పొందాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## మైలారం పొలాల్లో మంటలు..

## అప్రమత్తతతో తప్పిన భారీ నష్టం

### -సకాలంలో స్పందించిన అధికారులు.
### -మంటలను అదుపులోకి తెచ్చిన సిబ్బంది.
### -నిప్పు విషయంలో రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేందర్ సూచన

మే 25 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /రాయపర్తి) రాయపర్తి మండలంలోని మైలారం గ్రామ పరిధిలో సోమవారం పంట పొలాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికంగా కలకలం రేగింది. పొలాల నుంచి ఎగిసిపడుతున్న పొగలను గమనించిన గ్రామస్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సంబంధిత సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించే ప్రమాదం తప్పింది. దీంతో రైతులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో చిన్న నిర్లక్ష్యం కూడా భారీ అగ్నిప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. పంట పొలాల వద్ద ఎవరూ నిర్లక్ష్యంగా నిప్పు వెలిగించవద్దని, బీడీలు, సిగరెట్ పీకలను పొలాల్లో పడేయవద్దని సూచించారు. పంట అవశేషాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉంటూ అగ్నిప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులు సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తేవడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఓడిన గెలిచిన ప్రజల మధ్యలో ఉండే నాయకుడు మైనంపల్లి

## వారితోనే నియోజకవర్గం అభివృద్ధి
## మల్కాజిగిరి ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్,జిల్లా పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ లు





మల్కాజిగిరి,మే25(ప్రజా కలం ప్రతినిధి)

నియోజకవర్గ అభివృద్ధి మైనంపల్లి హనుమంతరావు తోనే సాధ్యమవుతుందని, ఓడిన గెలిచిన ప్రజల మధ్యలో ఉండే నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.మల్కాజిగిరిల మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ సమీర్ కౌశల్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం నిధులతో పనులు జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే కార్యక్రమాలను ప్రారంభిస్తూ తను ఏదో చేసినట్టుగా వ్యవహరిస్తున్నారని మైనంపల్లి హనుమంతరావు సహకారంతోనే నియోజకవర్గానికి ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభుత్వ విద్యాలయాలు వైద్య వ్యవస్థలు బలోపేతం కాకుండా తన సొంత వైద్యశాలలు, విద్యాలయాలను అభివృద్ధి చేసుకొని పేద ప్రజల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు.పార్టీ కార్యకర్తలు బూత్ లెవెల్ కమిటీలు కాంగ్రెస్ పార్టీ కోసం క్రమశిక్షణ పద్ధతిలో పనిచేయాలని ఓటర్లను గుర్తించే విషయంలో పద్ధతిగా ముందుకు వెళ్లాలని ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తుంచుకోవాలన్నారు. పేద ప్రజల కోసం గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన సంక్షేమ పథకాలను ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు వంటి పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని రానున్న ఏ ఎన్నికలైనా కూడా కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,జితేందర్ నా థ్,టి పి సి సి డెలిగేట్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ టి పి సి సి కార్యదర్శి నిమ్మ అశోక్ రెడ్డి,నాయకులు వెంకటేష్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ శేఖర్, సిరిగిరి నర్సింగారావు,బి కే శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్ జీవన్ రెడ్డి,జీడి సంపత్ గౌడ్,వినోద్ కుమార్,ప్రవీణ్, సత్యమూర్తి,యూసుఫ్, సంతోష్ రామ్ దాస్,ప్రభ,ఆశ ఇందిరా ప్రియదర్శిని,శారద, బాలరాజు యాదవ్, పార్థసారథి,ఇస్త్రారి,సయ్యద్ మబ్బు,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత -- మంత్రి కొండా సురేఖ.

## - అటవీశాఖ భవనాన్ని ప్రారంభించిన మంత్రులు.
## - పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్ -- మంత్రి దామోదర రాజనర్సింహ.



సంగారెడ్డి, ప్రతినిధి మే,25 ( ప్రజా కలం):

అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ.1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టి జి ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృతవనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా 'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు సంతోషం ( సైకిల్స్ ) పంచిన జగ్గారెడ్డి.

## - ప్రత్యేకంగా 8 ఏళ్ల లోపు చిన్నారులకు 70 సైకిల్స్ పంపిణీ
## - చిన్నపిల్లలతో ముచ్చటిస్తూ వారి ఇష్టా, ఇష్టాలు తెలుసుకున్న జగ్గన్న.
## -వచ్చే ఆదివారం సైకిల్స్ అందించేందుకు వీలుగా మరో 156 మంది చిన్నారులకు టోకెన్స్ పంపిణీ
## -సంగారెడ్డిలో ఇప్పటివరకు 400మందికి సైకిల్స్ అందజేత
## -తమ పేర్లు నమోదు చేసుకున్న వారికి విడతల వారీగా సైకిల్స్ అందిస్తామన్న జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి, మే 25 (ప్రజా కలం):

సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సైకిల్స్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. తాజాగా మరో 70 మంది చిన్నారులకు జగ్గారెడ్డి సైకిల్స్ పంపిణీ చేశారు. 8 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులకు సైకిల్స్ అందించేలా ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటివరకు మొత్తం 400 సైకిల్స్ పంపిణీ పూర్తి అయ్యింది. తమ కార్యాలయంలో ఆధార్ జిరాక్స్ ఇచ్చి, పేర్లు నమోదు చేసుకున్న అందరికీ విడతల వారీగా సైకిల్స్ అందిస్తామని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

మరో 156మందికి..టోకెన్స్ పంపిణీ

సైకిల్స్ పంపిణీ కార్యక్రమం వద్దకు వచ్చి, గతంలోనే తమ పేర్లను నమోదు చేసుకున్న 156మంది చిన్నారులకు జగ్గారెడ్డి టోకెన్స్ అందించారు. వచ్చే ఆదివారం వారికి సైకిల్స్ అందిస్తామని చెప్పారు.

చిన్నారులతో ముచ్చటిస్తూ..!

సైకిల్స్ పంపిణీ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులతో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. వారితో కరచాలనం చేస్తూ, హాయ్ చెబుతూ వారితో కలిసిపోయారు. చిన్న పిల్లలకు సంతోషం పంచారు జగ్గారెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.





# రాయపోల్‌లో విత్తన డీలర్ల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు.

సిద్దిపేట ప్రజాకలం మే 25.

రాయపోల్ మండల పరిధిలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం-1, అడిషనల్ ఆగ్రో రైతు సేవా కేంద్రం-2 మరియు అనాజీపూర్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ట్రేడర్స్ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను టాస్క్‌ఫోర్స్ బృందం శనివారం తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో రాయపోల్ మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, స్థానిక ఎస్ఐ కె. మానస సంయుక్తంగా పాల్గొన్నారు. దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్‌ను పరిశీలించారు. లైసెన్స్ కలిగిన కంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులనే విక్రయించాలని, ధరల పట్టికలు మరియు స్టాక్ బోర్డులను తప్పనిసరిగా దుకాణాల ముందు ప్రదర్శించాలని డీలర్లకు సూచించారు. రైతులకు విక్రయించే ప్రతి సరుకుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, ఆ రశీదులపై రైతుల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు అమ్మినా, గడువు ముగిసిన లేదా వాలిడిటీ లేని స్టాక్ విక్రయించినా విత్తన చట్టం-1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## 45 మంది లబ్ధిదారులకు 20 లక్షల 81 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పటాన్ చేరు మే 25 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు సోమవారం పటాన్చెరు డివిజన్



పరిధిలోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన 45 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 20 లక్షల 81 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, పరమేష్ యాదవ్, రామచందర్, ఖదీర్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కారించడంలో జాప్యం వద్దు.

## ఆయా శాఖల అధికారులకు సూచనలు.
## అడిషనల్ కలెక్టర్ సంగీత.

సంగారెడ్డి, ప్రతినిధి మే 25:( ప్రజా కలం):

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంగీత ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 102 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 44, సంగారెడ్డి డివిజన్‌కు 17, ఆందోల్ డివిజన్‌కు 07, నారాయణఖేడ్ డివిజన్‌కు 16, జహీరాబాద్ డివిజన్‌కు 18 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విఓఏ ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## విఓఏ ల సమ్మెకు మద్దతుగా అందెల శ్రీరాములు

మహేశ్వరం, మే 25,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం మండలానికి సంబంధించిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకెపి) పరిధిలో పనిచేయుచున్న విఓఏ లు గత వారం రోజులుగా మండల కేంద్రంలో నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈరోజు లిమహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి




అందెల శ్రీరాములు మండల కేంద్రానికి చేరుకొని వారి సమ్మెకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు విఓఏ లకు ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు అమలు చేసి గౌరవ వేతనం నెలకు 26,000 గా వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదిష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మునావత్ పాండు నాయక్, రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్, జిల్లా సీనియర్ నాయకులు యాదయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, హనుమంతు నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, సర్పంచ్ లు యాదయ్య, వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు రూప్ సింగ్, నరసింహ ముదిరాజ్, సాయినాథ్, యాదయ్య, మాజీ సర్పంచ్ కాసుల సురేష్, మాజీ ఎంపిటిసి కృష్ణా నాయక్, గిరిజన మోర్చా అధ్యక్షులు కృష్ణా నాయక్, దళిత మోర్చా అధ్యక్షులు మాధవ్, కడారి దుర్గాప్రసాద్, బీజేవైఎం నాయకులు కుండే సురేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనధికార వాహన లైట్లపై ప్రత్యేక డ్రైవ్

## తిరుమలగిరి డివిజన్ లో 714 కేసులు నమోదు

కంటోన్మెంట్: మే 25: ప్రజా కలం ప్రతినిధి

రాత్రి వేళల్లో వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తూ, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అనధికార, అత్యధిక ప్రకాశవంతమైన (డాజ్లింగ్) లైట్ల వినియోగంపై తిరుమల గిరి ట్రాఫిక్ డివిజన్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుమతి ఆదేశాలు, అదనపు




డీసీపీరాహుల్ రెడ్డి సూచనల మేరకు డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ తలపెట్టినట్లు ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. ఈ డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల పై 714 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపి వెల్లడించారు. డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల వారీగా చూస్తే.. అల్వాల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో అత్యధికంగా 242 కేసులు, బేగంపేట్ పరిధిలో 239, త్రిముల్గెర్రీ పరిధిలో 233 కేసులు నమోదయ్యాయి. హై బీమ్స్ ఉపయోగించడం, సిఎంవిఆర్ నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసిన డీజే లైట్లను అమర్చడం, సరైన హెడ్‌లైట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనల పై చర్యలు తీసుకున్నారు. ఇటువంటి అనధికారిక లైట్ల వల్ల ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్ళు బైర్లు కమ్మి ప్రమాదాలు జరుగుతున్నాయని ఏసీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా భద్రత, సాఫీ ప్రయాణం కోసం ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేస్తూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని ఆయన స్పష్టం చేశారు.

# వీరారెడ్డిపల్లిలో పోచమ్మ పండుగకు ఏర్పాట్లు పూర్తి.

సిద్దిపేట ప్రజాకలం మే 25:

రాయపోల్ మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించనున్న పోచమ్మ పండుగకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ రొయ్యల సుగుణ తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రతి ఏడాది నిర్వహించే ఈ పండుగను ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సిద్ధం చేసి పోచమ్మ తల్లికి సమర్పించనున్నారని తెలిపారు. గ్రామంలో ప్రత్యేక పూజలు, బోనాల ఊరేగింపులు, డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ కళారూపాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుందని చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండటంతో ఆలయ పరిసరాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, వాహనాల పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ యువకులు, మహిళా సంఘాలు, పెద్దలు కలిసి పండుగ విజయవంతం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేశామని చెప్పారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, పంటల సమృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు కలగాలని గ్రామస్తులు ప్రార్థించనున్నట్లు సర్పంచ్ రొయ్యల సుగుణ తెలిపారు.



# క్షయ వ్యాధి అంతం మనందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కె.హైమావతి.




సిద్దిపేట ప్రజాకలం మే 25.

టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బెజ్జంకి మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో టీబి బాధితులకు ఫుడ్ బాస్కెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం నాసర్‌పురా అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ధనరాజ్‌తో కలిసి టీబి రోగులకు పోషకాహార బుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పోషక విలువలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నుంచి పూర్తిగా కోలుకోవచ్చని తెలిపారు. సరైన పోషకాహారం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి టీబి వ్యాధి నయం అవుతుందని చెప్పారు. టీబి బాధితులకు పోషకాహారం అందించేందుకు జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ జనరల్ మేనేజర్ గణేష్ రామ్, వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివాజీ నాల్కర్ సహకారంతో ఏడు రకాల పోషకాహార పదార్థాలతో కూడిన ఫుడ్ బాస్కెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీబి లక్షణాలను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. గుర్తించిన టీబి రోగులకు క్రమం తప్పకుండా మందులతో పాటు ఆరు నెలలపాటు పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ జనరల్ మేనేజర్ గణేష్ రామ్, వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివాజీ నాల్కర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ నిర్మల రెడ్డి, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ శ్రీకాంత్, డెమో నవీన్ రాజ్, హెచ్ఈ సత్యనారాయణ, సూపర్వైజర్లు రాజేందర్, రమణ, రాజు, మల్లయ్య, తిరుపతి రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం కోసం వెయ్యి గజాల స్థలం.. భవన నిర్మాణం..

## అర్హులైన సెంట్రింగ్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు..

## ప్రతి కార్మికుడికి గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించేలా చర్యలు..

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మే 25 (ప్రజా కలం )ప్రతినిధి

పటాన్చెరు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగానికి కీలకంగా మారిన సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని.. అతి త్వరలో వెయ్యి గజాల స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో నియోజకవర్గస్థాయి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనులు చేయాలని కోరారు. సంఘం సభ్యుల కోరిక మేరకు.. అతి త్వరలో వెయ్యి గజాల స్థలంతో పాటు భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు. కార్మిక శాఖ అధికారులతో చర్చించి ప్రతి కార్మికుడికి ఆరోగ్య భద్రతను అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

అర్హులైన ప్రతి సెంట్రింగ్ కార్మికుడికి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు.. లేనివారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, రాజు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు యాదగిరి, అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో అమృతవనం, హరిత ద్వారం ఫారెస్ట్ పార్కులను ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ

పటాన్ చేరు మే 25(ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమృతవనం ఎకో ఫారెస్ట్ పార్క్ మరియు మంబాపూర్ గ్రామంలోని హరిత



ద్వారం ఫారెస్ట్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై పార్కులను ప్రారంభించారు ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రివర్యులతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాయపోల్‌లో విత్తన డీలర్ల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు.

సిద్దిపేట ప్రజాకలం మే 25.

రాయపోల్ మండల పరిధిలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం-1, అడిషనల్ ఆగ్రో రైతు సేవా కేంద్రం-2 మరియు అనాజీపూర్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ట్రేడర్స్ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను టాస్క్‌ఫోర్స్ బృందం శనివారం తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో రాయపోల్ మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, స్థానిక ఎస్ఐ కె. మానస సంయుక్తంగా పాల్గొన్నారు. దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్‌ను పరిశీలించారు. లైసెన్స్ కలిగిన కంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులనే విక్రయించాలని, ధరల పట్టికలు మరియు స్టాక్ బోర్డులను తప్పనిసరిగా దుకాణాల ముందు ప్రదర్శించాలని డీలర్లకు సూచించారు. రైతులకు విక్రయించే ప్రతి సరుకుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, ఆ రశీదులపై రైతుల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు అమ్మినా, గడువు ముగిసిన లేదా వాలిడిటీ లేని స్టాక్ విక్రయించినా విత్తన చట్టం-1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రైతుల రాస్తారోకో.. సీఎం దిష్టిబొమ్మ దగ్ధం.

సిద్దిపేట ప్రజాకలం మే 25.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి ఎస్సీ కాలనీ రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఆందోళన



వ్యక్తం చేస్తూ గజ్వేల్ - చేగుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంఘటనా స్థలానికి చేరుకున్న రాయపోలు ఎస్సై మానస, తోగుట సీఐ లతీఫ్ సంఘటన స్థలానికి చేరుకొని లారీలను పంపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

# రైతు వెంటే బీజేపీ... చివరి గింజ కొనేవరకు పోరాటం

## -వరంగల్‌లో రేవంత్ చెప్పిన రైతు న్యాయం ఎక్కడ..? -బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు



గజ్వేల్:25 మే
( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ఎమ్మెల్యే,ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ రైతులకు బేడీలు వేసిన చరిత్ర కలిగిన వ్యక్తి అని,కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు తీవ్ర విమర్శలు చేశారు. “ఇద్దరూ రైతు ద్రోహులే” అంటూ మండిపడ్డారు. బీజేపీ రైతు భరోసా యాత్రలో భాగంగా గజ్వేల్ మార్కెట్‌కు వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతులతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సహకారం అందడం లేదని, ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు బీజేపీ నాయకులకు వివరించారు. రైతులకు “మేమున్నాం” అనే భరోసాను బీజేపీ నేతలు కల్పించారు. బీజేపీ నేతలు వస్తున్నారనే సమాచారం తెలిసిన వెంటనే అధికారులు హుటాహుటిన ధాన్యాన్ని తరలించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. “ఇన్ని రోజులు ప్రభుత్వం నిద్రపోయిందా..? నెల రోజులుగా రైతులు కన్నీరు మున్నీరవుతుంటే పాలకులు ఏమి చేస్తున్నారు..?” అని ప్రశ్నించారు. రోడ్లపై ధాన్యం తడుస్తూ ఉండగా,వడ్లు మొలకెత్తుతున్నా కొనుగోలు కేంద్రాలు స్పందించడం లేదని విమర్శించారు. పొద్దుతిరుగుడు పంట కూడా నెల రోజులుగా కొనుగోలు కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. “50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్న ప్రభుత్వ ప్రకటనలు పూర్తిగా అబద్ధం. ఇప్పటికీ రింగ్ రోడ్ చుట్టూ,గ్రామాల్లో ఎక్కడ చూసినా ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి” అని పేర్కొన్నారు. రైతుకు న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రైతులకు అండగా నిలిచి ఉద్యమం చేస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోతే ఉద్యమం మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి,ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి,రామారావు పటేల్, హరీష్, బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు,ఏళ్ళు రాంరెడ్డి, కుడికెల రాములు,బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్,సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మార్కంటి ఏగొండ,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,నాలుగో వార్డ్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్,గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, రొట్టెల రాందాస్, అశోక్, ఐలయ్య, తిరుపతిరెడ్డి, సంపత్ రెడ్డి, రామ్ రెడ్డి, సత్యం, లక్ష్మణ్, వెంకట్ గౌడ్, జానకిరామ్, పోచయ్య, వెంకట్ రెడ్డి, సందీప్, వెంకటేష్ శివకుమార్ లతో పాటు జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిలపల్లి వరుస చోరీల కేసులను ఛేదించిన మెదక్ పోలీసులు

## కోటి ముప్పై ఐదు లక్షల విలువైన బంగారం, వెండి వస్తువుల రికవరీ

మెదక్ మే 25(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం చిలపల్లి గ్రామంలో వరుసగా జరిగిన చోరీల కేసులను మెదక్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. దొంగిలించబడిన భారీ మొత్తంలో బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామంలోని తాళం వేసిన ఐదు ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న దుండగులు తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు. సుమారు 109 తులాలు 9 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, రూ.19 వేల నగదు అపహరించారు. మరో ఇంట్లో మూడు తులాల బంగారం దొంగిలించారు. ఘటనపై




కేసులు నమోదు చేసిన పోలీసులు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితులను గుర్తించి రామాయంపేట సమీపంలో చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 929.7 గ్రాముల బంగారం, 1.7 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జాదవ్ జైరాం నాయక్ అలియాస్ జెమ్లా నాయక్‌పై ఇప్పటికే పలు జిల్లాల్లో అనేక చోరీ కేసులు ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శంకరంపేట–ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన మరో 12 కేసులను కూడా నిందితుడు ఒప్పుకున్నాడు. మొత్తం 17 కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు. నిందితులను వేగంగా పట్టుకున్నందుకు బాధితులు రాములు, మాణిక్ రెడ్డి జిల్లా ఎస్పీతో పాటు కేసు దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాధితుడు రాములు మాట్లాడుతూ తమ బంగారం మళ్లీ దొరుకుతుందని ఆశించలేదని, దొంగతనం జరిగినప్పటి నుంచి పోలీసులు అండగా నిలిచి ధైర్యం చెప్పారని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి కేసును ఛేదించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేసులో విశేషంగా కృషి చేసిన ఐదు ప్రత్యేక బృందాల సిబ్బందికి రివార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రేణుక రెడ్డి, జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య, సీసీఎస్ బృందం, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలు తగలబెట్టొద్దు:

## రైతులకు రాయపోల్ ఎస్ఐ కుంచం మానస విజ్ఞప్తి.

సిద్దిపేట ప్రజాకలం మే 25

పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలు, చెత్త, ఎండిన గడ్డిని తగలబెట్టవద్దని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు నేలలో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, పురుగులు నశిస్తాయని తెలిపారు. దీని ప్రభావంతో భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అగ్ని ప్రమాదాలు వేగంగా వ్యాపించి సమీపంలోని ఇళ్లు, గడ్డి వాములు, విద్యుత్ తీగలు మరియు ఇతర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉ ందని హెచ్చరించారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని ఎరువుగా లేదా కంపోస్టుగా వినియోగించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి సారాన్ని కాపాడటం ప్రతి రైతు బాధ్యత అని పేర్కొంటూ, అందరూ సహకరించి పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించాలని కోరారు. ఎక్కడైనా పంట అవశేషాల దహనం జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు.






# క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి.

## - జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2 విజేతలకు బహుమతి అందజేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## - ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టుకు రూ.1 లక్ష బహుమతి అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి మే 25 (ప్రజా కలం):

సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్--11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యుబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

'క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి"లి

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హాఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కి వినతి పత్రం అందజేసిన గజ్వేల్ డబుల్ బెడ్‌రూమ్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు..

## లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని హరీష్ రావుకు వినతి..

## సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు..

## లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తా హరీష్ రావు..



గజ్వేల్:24మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి,బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావుకు వినతిపత్రం సమర్పించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు సహకారంతో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్,కమిటీ సభ్యులు ఆదివారం హరీష్ రావును కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమస్యలపై సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మారుతున్నా లబ్ధిదారుల సమస్యలు మాత్రం అక్కడే వేలాడుతున్నాయని,కనీసం తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామని కార్యాలయాలకు వెళితే,అక్కడి సిబ్బంది లబ్ధిదారులను కనీసం మనుషుల లాగా కూడా చూడడం లేదని అధికారులపై మండిపడ్డారు. నివసించే ఇండ్ల మధ్యే స్మశాన వాటిక ఉండటం,చుట్టూ చెత్త చెదారం పేరుకుపోవడంతో లబ్ధిదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇంకా పూర్తిగా లబ్ధిదారులందరికీ అందజేయలేదు. అలాగే లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉంది.నివాసాల మధ్య విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ వాటికి వీధిలైట్లు లేవు.రహదారి పొడవునా బట్టర్‌ఫ్లై లైట్లు అమర్చాల్సిన అవసరం ఉంది.ఈ రకమైన అనేక సమస్యలతో లబ్ధిదారులు నిత్యం సతమతమవుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావుకి వివరించారు. ప్రజాప్రతినిధిగా,డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా హరీష్ రావు చొరవ తీసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్క రించాలని ఈ సందర్భంగా కోరడం జరిగిందన్నారు. మాతోపాటు మాజీ మంత్రి హరీష్ రావు కి లబ్ధిదారుల సమస్యల గురించి విన్నవించిన సీనియర్ నాయకులు నర్సింగరావు కి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కమిటి అధ్యక్షులు దయాకర్, కమిటి సభ్యులు బిక్షపతి,శివ,రాజు,తాళ్ల నాగరాజు పాల్గొన్నారు.



# ధర్మ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతుతో సామాజిక న్యాయం

## - రాజ్యాధికార సాధనకు పిలుపు

సిద్దిపేట ప్రజాకలం మే 25.

ధర్మ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ "ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా" అనే నినాదంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల నాయకులు గూని నందు పిలుపునిచ్చారు. "సామాజిక న్యాయం -- రాజ్యాధికారం" సాధనే లక్ష్యంగా, "ఎవరి కులం ఎంతో..! వారికంత వాటా..!" అనే నినాదంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాన్ని రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గూని నందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరి కుల జనాభా ఎంత ఉందో, ఆ నిష్పత్తి ప్రకారం వారికి అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభలు కులాల జనాభా నిష్పత్తి ప్రకారం భూమి, సంపద, పరిశ్రమలు, రాజకీయాలు తదితర అన్ని రంగాల్లో సమాన భాగస్వామ్యం కల్పించాలనే లక్ష్యంతో జరుగుతున్న పోరాటమని తెలిపారు. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఈ ఉద్యమం కొనసాగుతోందన్నారు. జూన్ 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు సిద్దిపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం (సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణం)లో జరిగే ఈ బహిరంగ సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రభాకర్, యాదగిరి, శ్రీకాంత్, నరేష్, అశోక్ పవన్, వేణు, మాసంపల్లి ప్రభాకర్, స్థానిక ఉపసర్పంచ్ హనుమంతు రాజు, రాంసాగర్ ఉపసర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోండా డివిజన్ రెండో బజార్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ పర్యటన

కంటోన్మెంట్: మే 25:ప్రజాకలం ప్రతినిధి

నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం మోండా డివిజన్ ముత్యాలమ్మ గుడి రెండో బజార్‌లో విస్తృతంగా బస్తీ పర్యటన చేపట్టారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి వీధి వీధినా కాలినడకన పర్యటించిన ఎమ్మెల్యే,బస్తీ వాసుల సమస్యల ను వారి మాటల్లోనే తెలుసుకున్నారు.డ్రైనేజీ లీకేజీలు,రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే బస్తీ వాసులతో మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారమే నవ కంటోన్మెంట్‌కు తొలిమెట్టని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా చూశానని,రెండో బజార్‌లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలతో మమేకమై వారి కష్టాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చొరవపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకున్న అధికారులు, ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ బస్తీ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, వైష్ణవి యాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## - మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.




సిద్దిపేట ప్రజాకలం మే 25:

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి సాగు జరిగిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.8,749 కోట్ల మద్దతు ధర రైతులకు చెల్లించినట్లు వెల్లడించారు. అలాగే 21 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంటూ, కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి వరి, జొన్న, మొక్కజొన్న రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే రైస్ మిల్లర్లు, దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్‌లలో నమోదు చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని, హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. గతంలో రైతులు చెల్లింపుల కోసం నెలల తరబడి వేచి ఉండేవారని, ప్రస్తుతం వెంటనే చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతోందని, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, మహిళా సంఘాల సమావేశాలు, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట--అంగన్వాడీ బాట వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా గుర్తించిన గోదాములు, రైస్ మిల్లులకు తరలిస్తున్నామని చెప్పారు. అధికారుల సమన్వయంతో ప్రతిరోజు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సంక్షేమ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.



# పండగ వెళ్లి పది రోజులైనా అధికారులు మేల్కోలే..!

## చోద్యం చూస్తున్న అధికారులు..!
## ప్రమాదంలో గ్రామస్తులు
## ప్రజల ప్రాణాలకు లెక్క లేనట్లే అధికారులకు తీరు

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల సర్కిల్, మే 26 ప్రజా కలం :

తొర్రూర్ డివిజన్లో ఈనెల 14 తేదీ వరకు బీరప్ప ఆలయంలో ప్రతిష్టాపన, కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామంలో రెండువైపులా స్వాగత చూర్ణాలను ఏర్పాటు చేశారు.జాతర దాటి పది రోజులు అయిన గ్రామంలో ఏర్పాటు చేసిన రెండు స్వాగత తోరణాలను నేటికీ తొలగించలేదు. రాత్రిపూట కనిపించకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. స్థానిక శాసనసభ్యుని క్యాంప్ ఆఫీస్ కి వెళ్లే రోడ్డులో తోరనం ప్రమాదకరంగా ఉంది. నిత్యం ఎమ్మెల్యేని కలవడానికి వందల మంది వస్తూ ఉంటారు. ఇలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు కళ్ళు తెరుచుకొని త్వరితగతిన స్వాగత తోరణాలను తొలగించి ప్రజలను రక్షించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు నెలలైనా పైకప్పు ఏర్పాటు చేయలే

## చోద్యం చూస్తున్న అధికారులు..!
## రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం,

తుర్కయంజల్ డివిజన్, మే 25,ప్రజా కలం: తుర్క యంజాల్ డివిజన్ ప్రధాన రహదారి మన్నెగూడ లోని జి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ పక్కన హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్



కి సంబంధించి జంక్షన్ ఉంది. దీనిపై ఓ పైకప్పు పగిలిపోయి దాదాపు రెండు నెలలు గడిచింది. నాణ్యతలేని పైకప్పుల వల్లే ఇలా జరిగినట్టు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల నుండి ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఒకింత ఆచార్యానికి గురి చేస్తున్నట్టు కాలనీవాసులు చెబుతున్నారు. ప్రతిరోజు అధికారులంతా ఈ రోడ్డు గుండానే వెళ్తుంటారని అయినా అధికారులకు కనిపించకపోవడం శోషనీయమని ప్రయాణికులు అభిప్రాయం చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన లాభం లేదని అన్నారు.రాత్రిపూట ఏదైనా ద్విచక్ర వాహనం అదుపుతప్పి దాదాపు 5 ఫీట్ల లోతు ఉన్న గుంతలో పడితే మనిషి బ్రతకడం కష్టమని తెలుస్తుంది. తక్షణమే నాణ్యమైన పైకాపులను ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం...

## దళిత రత్న అవార్డు గ్రహీత కాశమొల్ల కృష్ణ
## నార్త్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో బంగారు పథకాల పంట పండించిన తెలంగాణ విద్యార్థులు.

హైద్రాబాద్ మే 25(ప్రజాకలం న్యూస్)

నార్త్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ సోటోకాన్ కరాటే స్పోర్ట్స్ అసోషియేషన్ 5వ నేషనల్ శాంపియన్ షిప్ పోటీలు పంజాబ్ లోని బాంగా ఎస్ ఎన్ కళాశాలలో ఈ నెల 16,17న ఘనంగా జరిగాయి.ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం హైద్రాబాద్ కు కల్యాణ్ మిక్స్ డ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి విద్యార్థులు పాల్గొని 7 స్వర్ణ పథకాలు,

7 వెండి పథకాలు సాధించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ కళ్యాణ్ గౌడ్ తో కలిసి ప్రముఖ సంఘ సేవకులు, దళిత రత్న అవార్డు గ్రహీత కాశమొల్ల కృష్ణ,శ్రీనివాస్ ల చేతులమీదుగా బంగారు,వెండి పథకాలు సాదించిన విద్యార్థులు శ్రేయ, వినయ్ యాదవ్, శ్లోక,సుదీక్ష,దేవాన్ష్ గౌడ్,బాంధవి, యశ్వంత్,నరోత్తం, హంన్సిలకు పథకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.కరాటే ఆత్మరక్షణకు ఎంతో అవసరమని, విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా బంగారు,వెండి పథకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాల టాపర్

## విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ నగదు ప్రోత్సాహకాలు
## నషా ముక్త్ భారత్ మన లక్ష్యం... బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి
## దేశం నుంచి నిషేధిత మత్తు పదార్థాలను తరిమికొట్టే వరకు విశ్రమించేది లేదని నినాదాలు చేసిన ఫౌండేషన్ సభ్యులు

రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 25 ప్రజా కలం :

పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్.ఎస్.సీ,ఇంటర్ ప్రభుత్వ విద్యార్థులకు బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ తరుపున ఆదివారం నగదు బహుమానం అందించారు.ఆదివారం ఉప్పరిగూడలోని ఓ ఫంక్షన్ హాల్ లో బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం,మంచాల,యాచారం, అబ్దుల్‌పూర్‌మెట్ మండలాలు, అలాగే ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, తుర్కయాంజల్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల నుంచి టాపర్‌లుగా నిలిచిన ప్రతి విద్యాసంస్థకు చెందిన ముగ్గురు విద్యార్థులను సన్మానించారు. వారికి నగదు బహుమతులతో పాటు తల్లిదండ్రులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధి ఎడ్మ మాధవ రెడ్డి, ద మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీ.ఐ ఏడుకొండలు హాజరయ్యారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇస్తూ నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతలను గుర్తుచేశారు. విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా నిలవాలని సూచించారు. నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి గంజాయి, డ్రగ్స్ వ్యతిరేకంగా పాటల ద్వారా అవగాహన కల్పించారు.

ద మిషన్ ఫౌండర్ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే తల్లిదండ్రుల కలలను నిజం చేయగలరని అన్నారు. బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే దేశానికి వెన్నెముకలాంటివారని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తి వారిలో ఉంటుందని పేర్కొన్నారు. చదువులో గాని ఇతర పోటీ శిక్షణకు సంబంధించి గాని, ఎలాంటి సహాయ సహకారాలకైన మా ఫౌండేషన్ ని సంప్రదించాలని సూచించారు.డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడల ద్వారా మేధాశక్తికి ఎంతో పెంపొందుతుందని, చదువు పట్ల ఏకాగ్రత కు తోడ్పడుతుందని అన్నారు.గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన విద్యార్థులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ఉన్నత విద్యాభ్యాసానికి తాను అండగా ఉంటానని బూడిద రామ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బిఆర్ఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 197 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. మాజీ రాష్ట్రపతి, సైంటిస్ట్ ఏపీజే అబ్దుల్ కలాం గారిని గుర్తు చేసుకున్నారు. శరీరాన్ని గాని, బుద్ధిని గానీ, బలహీనపరిచే దేనినైనా తిరస్కరించాలన్న స్వామి వివేకానంద మాటల్ని విద్యార్థులకు చెప్పారు.




# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికోడతాం

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి:సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్
## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్లోడింగ్ హమాలీ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి అతిథులుగా హాజరైన జె చంద్రశేఖర్, ఎండి. యూసుఫ్ లు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చీణూ ప్రభుత్వం కార్మికుల హక్కులను పెట్టుబడిదారుల కాళ్ల దగ్గర పెట్టిందని పెట్టుబడిదారుల ప్రయోజనలు తప్ప కార్మికుల ప్రయోజనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కొడ్స్ గా మార్చిందన్నారు. లేబర్ కొడ్స్ ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని కేద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కొడ్స్ కార్మికుల పాలిట ఉరి తాళ్లుగా మారయని దుయ్యబట్టారు. కార్మికులపై పని భారం పెంచే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని ఒకపక్క కార్మికుల హక్కుల కోసం పోరాడుతుంటే ప్రభుత్వాలు మాత్రం ఉక్కుపాదంతో అణిచివేస్తున్నాయని వివరించారు. బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదమని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబడ్ కోడ్స్ రాష్ట్రంలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు పెంచుతు జీఓ ప్రకటించిందని, కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదన్నారు. కనీస వేతనాలు పెంచడమంటే ఉన్న వేతనాలను తగ్గించడమేనా కనీస వేతనం లెక్కించాలంటే కార్మికుల కుటుంబ కనీస అవసరాలు పరిగణలోకి తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు స్వల్పంగా పెరిగీ తగ్గాయని ప్రభుత్వం చెపుతున్నట్లు గణనీయంగా పెరగలేదని అన్నారు. కార్మిక సంఘాల, కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను పరిగణలోకి ఎందుకు తీసుకోలేదని సుప్రీం కోర్ట్ తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి, నూతన లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా పోరాడాలని ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు అండగా ఉండాలని సామాజిక భద్రత కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవదానం, శ్రీనివాస్, మల్లారెడ్డి, భాషా, ఎఐటియుసి నాయకులు స్వామి, నర్సింహులు, మహేషు, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తైక్వాండో గ్రేడింగ్ కలర్ బెల్ట్ ఘనంగా ప్రారంభం

రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం, మే 25, ప్రజాకలం :

మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో లెర్న్ అండ్ గ్రో తైక్వాండో



అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్స్ చేకూరి లింగం, బాలు నాయక్ నేతృత్వంలో విద్యార్థులకు తైక్వాండో గ్రేడింగ్ కలర్ బెల్ట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులకు గ్రేడింగ్ బెల్టులు, సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ చేగురి లింగం మాట్లాడుతూ.. తైక్వాండో వంటి క్రీడలు విద్యార్థుల క్రమశిక్షణతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్టర్స్ అచ్చన సురేష్, మొర్రి శివ, బండ శివ, కానాపురం వినయ్, కానాపురం శివ, అచ్చన రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వలిగొండ మే 25 ప్రజాకలం:తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని,రెడ్డి సంఘం వలిగొండ మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలకు కార్పొరేషన్ లు ఉన్నట్లే రెడ్డి కులస్తులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.మండలంలో రెడ్డి సంఘం సభ్యులు తమ గ్రామాల్లో సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయాలని,ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి,పనుమటి మమత,పాశం సత్తిరెడ్డి,జక్క జంగారెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి,మెట్టు కొండల్ రెడ్డి,పైళ్ళ మల్లారెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి,భీమిడి వెంకటరెడ్డి,అనంతరెడ్డి, సంజీవరెడ్డి,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.



# పర్వతాపూర్ సమాధుల బాధితుల సెలబ్రేషన్స్

## సిఎం రేవంత్ రెడ్డి,హైడ్రా కమీషనర్ రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

మేడిపల్లి మే 25 (ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ లో క్రిస్టియన్,ముస్లిం సమాధులాన్ని అక్రమార్కుల చెర నుంచి హైడ్రా కాపాడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా క్రిస్టియన్,ముస్లింలు ఆదివారం మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు,డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు క్రిస్టియన్ ముస్లిం బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బాధితుల పక్షాన మజర్,చార్లెస్, థామస్ రెడ్డిలు మాట్లాడుతూ గత ముప్పై అయిదేళ్ల క్రితం క్రిస్టియన్ ముస్లిం సమాధుల కోసం పర్వతాపూర్ లో సీలింగ్ భూమిలో కేటాయించిన స్థలంపై అక్రమార్కుల కన్నుపడి సమాధులని కూడా చూడకుండా కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని, సమాధుల స్థలాన్ని కాపాడుకోవడానికి ధర్నాలు,వంద రోజులకు పైగా నిరవధిక నిరాహార దీక్షలు,వంటావార్పు,వివిధ పార్టీల నాయకులను,ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను, లోకాయుక్త,మానవ హక్కుల కమిషన్ కలిశామని చెప్పారు. చివరికి హైడ్రాను సంప్రదించడంతో వారు పారదర్శకంగా సర్వే నిర్వహించి ఇది ప్రభుత్వ భూమి అని తెలిసి అక్రమ నిర్మాణాలను తొలగించి అక్రమార్కుల చెర నుండి విడిపించారని,కొన్ని ఇంకా కొన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారని అవికూడా తొలగిపోయి త్వరలోనే మాకు ఆ భూమిని సమాధుల కోసం కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ సుందర్, రాజు,బి.ప్రతాప్ రెడ్డి,బాల్ రెడ్డి, రాజశేఖర్,లావన్ రెడ్డి,అవినాష్ రెడ్డి, ఏ.దేవదానం,ఈ సామ్యూల్,షేక్ జమీల్,జాకీర్ భాయ్,మహమ్మద్ బాయ్,కరీం,షారుఖ్ ఖాన్,అన్సారీ చాచా తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడిగా మాధ శంకర్ గౌడ్ ఎన్నిక

వలిగొండ మే 25 ప్రజాకలం:హైదరాబాద్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో పులి గుర్తు అభ్యర్థి వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాద శంకర్ గౌడ్ కు 145 ఓట్లు వచ్చాయి.తన సమీప ప్రత్యర్థి చారికి 104 వచ్చాయి,41 ఓట్ల మెజారిటీతో చారిపై మాద శంకర్ గౌడ్ గెలుపొందారు.ఈ సందర్భంగా మాద శంకర్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మపురి కాలనీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన కాలనీ వాసులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.





## ప్రపంచంలోనే ఎత్తైన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డిని సన్మానించిన భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామానికి చెందిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచంలోనే ఎత్తైన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి స్వగ్రామమైన భౌరంపేట్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్పునూరి తులసిరెడ్డి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. గ్రామానికి, ప్రాంతానికి తులసిరెడ్డి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈకార్యక్రమంలో మిద్దెల యాదిరెడ్డి, పల్పునూరి పద్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి(చింటు), పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి, పల్పునూరి బల్వంత్ రెడ్డి, గుర్రాల శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక బద్ధంగా నాలాల అభివృద్ధితో ముంపు రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం:ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధి గంపల బస్తీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ నిర్మాణంలో ఉన్న నాలా పనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....నాలాల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో ముంపు తీవ్రతను తగ్గించడంతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికే నాలాల అభివృద్ధి దాదాపు నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాల్లో పూర్తయిందని, గత పన్నాండేళ్ల కాలంలో ప్రణాళిక బద్ధంగా నాలాలను అభివృద్ధి పరిచామన్నారు.పూర్తిస్థాయి నాలాల అభివృద్ధి ద్వారా "జీరో – ముంపు రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. నాలా నిర్మాణ పనులలో పర్యవేక్షణ, పనుల్లో అలసత్వం తీరుపై అధికారులపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విస్తరణ పనులతో పాటు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఇంజనీరింగ్ ఎస్.ఈ సక్కు భాయ్, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీ నారాయణ, అడప శేషు, దుర్గారావు, రంగారావు, వెంకట్ రెడ్డి, రఘు శంకర్, ప్రసాద్, మణికంఠ, నదీమ్, నవాజ్ లు పాల్గొన్నారు.

# ఈదురు గాలులు బీభత్సం

## ..విరుగుపడిన చెట్లు,విద్యుత్ స్తంభాలు

వలిగొండ మే 25 ప్రజాకలం:మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు ఏర్పడి ఈదురు గాలులు వీయడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాశులపై ఉన్న పట్టాలు గాలిలో కొట్టుకపోవడంతో వాటిని సమకూర్చలేక కర్షకులు అనేక కష్టాలు పడ్డారు.గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు,పెద్ద పెద్ద వృక్షాలు విరిగి రోడ్డుపై పడడంతో రెడ్లరేపాక టేకుల సోమవారం గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.ఉరుములు, మెరుపులతో బీభత్సం సృష్టించింది.గాలి దుమారానికి పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు,చెట్లు విరిగిపడి విద్యుత్తు సరఫరాకు,ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఎండ వేడికి తట్టుకోలేక ఉన్న సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఈదురు గాలులతో కూడిన వర్షం మొదలై చెట్లు విరిగిపడ్డాయి అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు సైతం నేలకొరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అదే విధంగా మార్కెట్లో ఆరబోసిన ధాన్యం సైతం సోమవారం రోజున కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయ్యాయినది..ఆకాశంలో ఏర్పడిన ఆకస్మిక మార్పుల కారణంగా పెద్దపెద్ద ఉరుముల శబ్దాలతో మెరుపులతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు. వాయుదేవా, వరుణ దేవా కరుణించు అని రైతులు వేడుకుంటున్నారు.



# మౌలిక సదుపాయాలకే అధిక ప్రాధాన్యత

### - కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్-
### - అనఘాపురి కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయించండి-
### - కొత్త కిషోర్ గౌడ్ ను సన్మానించిన అనఘాపురి కాలనీ ముఖ్యులు




మేడిపల్లి మే 25(ప్రజాకలం న్యూస్) కాలనీలలో మౌలిక వసతులకే అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పేర్కొన్నారు. అనఘాపురి కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్లెంకి జయపాల్ రెడ్డి, కాలనీ ముఖ్యులు మెంతెన అబ్బసాయిలు ఆధ్వర్యంలో కాలనీ సమస్యలపై కొత్త కిషోర్ గౌడ్ ను ఆదివారం ఆయన కార్యాలయంలో కలిశారు.కాలనీలో అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేయించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను కాలనీ ముఖ్యులు కోరారు.ఈ సందర్భంగా కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్లెంకి జయపాల్ రెడ్డి, మెంతెన అబ్బ సాయిలు మాట్లాడుతూ.. రోడ్డు నెంబర్ 1 లోని సిసి రోడ్డు పనులు పూర్తి చేయించాల్సిందిగా కోరారు. ఇప్పటికే మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన పదవీకాలంలో రూ. 80 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేయించినట్లుగా వెల్లడించారు. అసంపూర్తిగా మిగిలిన కమ్యూనిటీ హాలు, పార్కు ప్రహరీ నిర్మాణాలను పూర్తి చేయించాల్సిందిగా కోరారు. దీనికిగాను కొత్త కిషోర్ గౌడ్ ను కాలనీవాసులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. మరో వారం రోజుల్లో రోడ్డు నెంబర్ 1 లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా మిగిలిన కమ్యూనిటీ హాలు భవన నిర్మాణం, పార్క్ ప్రహరీల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేయిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహదేవభట్ల శ్రీనివాస్ శర్మ, కొంగరి సంతోష్, కొత్తోజు కృష్ణ, గంద్రతి శ్రీనివాస్, రామచంద్రయ్య, తవిడబోయిన సుబ్రహ్మణ్యం,ఆకిటి సుధాకర్ రెడ్డి, కిష్టాది మహేంద్ర చారి,గట్టోజు కృష్ణ చారి,ఎలుగు సాయి, పబ్బు ప్రకాష్, ఎంపటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా జీవితం మానవత్వం,సేవాభావం, సమానత్వానికి ప్రతీక

### -సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి
### -"శత ప్రశ్న శరసంధానం" గ్రంథ ఆవిష్కరణ



యాదాద్రి మే 25 ప్రజాకలం: సాయిబాబా జీవితం మానవత్వం, సేవాభావం,సమానత్వానికి ప్రతీక అని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు.షిర్డీ సాయిబాబాపై ఇటీవల కాలంలో పలువురు వ్యక్తులు చేస్తున్న వివిధ ఆరోపణలకు స్పష్టతనిస్తూ,ప్రామాణిక ఆధారాలతో సిద్ధగురు రమణానంద మహర్షి రచించిన "శత ప్రశ్న శరసంధానం"గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు.నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించారు.షిర్డీ సాయిబాబా జీవితం, బోధనలు,ఆధ్యాత్మిక పరంపరపై వస్తున్న సందేహాలు,విమర్శలు, ఆరోపణలకు సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు."శత ప్రశ్న శరసంధానం" పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని సిద్ధగురు రమణానంద మహర్షి మొత్తం 11 భాషల్లో రచించగా భక్తుల్లో నెలకొన్న అనేక సందేహాలకు చారిత్రక, ఆధ్యాత్మిక,ప్రామాణిక ఆధారాలతో సమగ్ర వివరణ ఇవ్వడమే ఈ గ్రంథం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ షిర్డీ సాయి దేవాలయాల నిర్వాహకులు,ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాయి మందిరాల ప్రతినిధులు మాట్లాడుతూ,సాయిబాబాపై అసత్య ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో సాయి బాబా ఐక్య వేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ,ప్రధాన కార్యదర్శి పీవీ ప్రసాద్,కోశాధికారి గుండా మల్లయ్య,మైనంపాటి ప్రసాద్, శ్రీ అనిల్ కుమార్,సాయి వాహిని,శ్యామ్,వీడియల సంజయ్ కుమార్,విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి ప్రాథమిక హెల్త్ సెంటర్లో 30 పడకల గది ఏర్పాటు గురించి స్పీకర్ కి వినతి

## మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి మే 25 ( ప్రజా కలం )

భూదాన్ పోచంపల్లి లో ప్రాథమిక ఆరోగ్య హెల్త్ సెంటర్లో 30 పడకల గది ఏర్పాటు గురించి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాలకవర్గంతో ఆయన నివాసంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో భూదాన్ పోచంపల్లి పట్టణ, మండలం కేంద్రము అత్యంత వేగంగా జనాభాపరంగా అభివృద్ధి చెందుతున్న పట్టణము , మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ ప్రజలు అంతేకాకుండా వివిధ రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్,ఛత్తీస్గడ్,బీహార్, ఒరిస్సా రాష్ట్రాల వలస వచ్చి గృహ నిర్మాణ కార్మికులుగా, ఇటుక బటీలలో కార్మికులుగా వివిధ కంపెనీలలో దినసరి కూలీలుగా పనిచేస్తూ వేలాది కుటుంబాలు పోచంపల్లి మున్సిపాలిటీ నందు జీవనం సాగిస్తున్నారు. పోచంపల్లి పట్టణ,మండల కేంద్రంలో మూసి పరివాహక ప్రాంతంతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై ఈ ప్రాంత ప్రజలకి అనేక రోగాలైన కీళ్ల వ్యాధులు, చర్మ వ్యాధులు, అంతు చిక్కని వ్యాధులు ప్రబలుతున్నాయి. పరిసర ప్రాంతాలలో ఫార్మా కెమికల్ కంపెనీలు ఏర్పాటు కావడం వల్ల ఇక్కడి వాతావరణం ప్రాణాంతకరమైన వ్యాధులుగా గురు చెందడమే కాక ప్రైవేట్ వైద్యశాల నందు చూపించుకో లేక దూర ప్రాంతాలలో గల హైదరాబాద్ భువనగిరి ప్రాంతాలకు తీసుకెళ్లే లోగా రోగ నిర్ధారణ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రాంతం అంతర్జాతీయగా గుర్తింపు ఉంది చేనేత వస్త్ర ప్రపంచమునకు ప్రసిద్ధి చెంది నిత్యము వేలాది పర్యాటకులు,



వ్యాపారస్తులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. వీరే కాకుండా పోచంపల్లి పట్టణంలో ఉన్న వేలాది చేనేత కార్మిక కుటుంబాలు, చిన్న సన్న కారు రైతు కుటుంబాలు, దారిద్యరేఖకు దిగువన గల కుటుంబాలకు చెందినవారు కావడం ఖరీదైన వైద్యము చేపించుకోలేక తనువు చాలిస్తున్నారు . యాదాద్రి భువనగిరి జిల్లాలలో ఆరు మున్సిపాలిటీ లలో పోచంపల్లి కి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అభివృద్ధి చెందలేదు, ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి పోచంపల్లి నీ మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్ల స్వామి, రావుల జంగయ్య, దేవరాయ కుమార్, జింకల లావణ్యయాదగిరి, సురపల్లి రాధిక రమేష్ పాల్గొన్నారు.



# ఉదారతను చాటిన స్నేహబంధం

## స్నేహితుని కుటుంబానికి సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట, మే 25 ( ప్రజా కలం ప్రతినిధి)

వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు పాల విజయ్ కుమార్ తండ్రి అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి కి అందజేశారు.

వివరాల్లోకి వెళ్తే... చిన్ననాటి మిత్రుడి తండ్రి గొల్లగూడెం గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.2001-2002 పదవ తరగతి (జడ్పీహెచ్ఎస్ యాదగిరి గుట్ట) బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి చనిపోయిన స్నేహితుడి తండ్రి కుటుంబం ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో డబ్బు సేకరించారు. ఆ సేకరించిన మొత్తాన్ని, నిత్యావసర సరుకులను స్నేహితుని కి అందజేశారు.

ఈ కర్యక్రమంలో బాల్య మిత్రులు భోగ రమేష్ నేత, , బూడిద బలరాం గౌడ్, ములుగు నరసింహ, , మాటూరు శ్రీనివాస్ స్వామి, తిరుమన స్వామి , నరసింహ, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ తాగండి... ఆరోగ్యంగా ఉండండి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 130 – సుభాష్ నగర్ జీడిమెట్ల బస్ డిపో వద్ద బిఆర్ఎస్ నాయకులు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేయడం అనేది మాధవ సేవతో సమానమన్నారు. మజ్జిగ తాగి అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కట్ట సుందర్ బాబు, కట్ట సుకుమార్, ప్రేమ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఏఎంసీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి

## వరి, మక్కల కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న జిల్లా కలెక్టర్

గజ్వేల్: 25 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు,దిగుమతి ప్రక్రియలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్‌లో ధాన్యం నిల్వలు,కొనుగోలు విధానం,రవాణా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఏఎంసీలలో వరితో పాటు మక్కజొన్నలను కూడా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.ఒకేసారి వరి, మక్కలు భారీగా రావడం వల్ల హమాలీలు,లారీల కొరత ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల హమాలీలపై ఆధారపడకుండా స్థానిక గ్రామాల నుంచి కార్మికులను తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే లారీల కొరత నివారణకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి,అధిక ధాన్యం నిల్వ ఉన్న కేంద్రాలకు ప్రాధాన్యతనిస్తూ రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ధాన్యం నిల్వ చేసేందుకు స్థలాభావం ఉండటంతో ఏఎంసీలలో గోదాంలు,షెడ్లను వినియోగిస్తూ ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నామని తెలిపారు. గోదాంలలో నిల్వ చేయడం వల్ల ధాన్యాన్ని వేగంగా లిఫ్ట్ చేయడానికి,రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి అవకాశం కలుగుతోందన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేసిన కలెక్టర్,కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంలో రైతులు అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# నేడు రైతు వేదికలలో జీలుగు విత్తనాల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 25 ప్రజా కలం : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు గాను రైతులకు అవసరమైన జీలుగ విత్తనాలను ఎల్లారెడ్డి మండలంలోని క్లస్టర్ల వారిగా రైతులకు అందజేయడం జరుగుతుందని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండల వ్యవసాయ అధికారిణి శోభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎల్లారెడ్డి, గండిమాసాని పేట క్లస్టర్ రైతులకు మీసాన్పల్లి రైతు వేదికలో, జంగమాయపల్లి క్లస్టర్ రైతులకు బ్రాహ్మణ పల్లి రైతు వేదికలో, అన్నా సాగర్ క్లస్టర్ పరిధిలోని రైతులకు ఆజామాబాద్ రైతు వేదికలో జీలుగ విత్తనాల పర్మిట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జీలుగు విత్తనాలు అవసరం ఉన్న రైతులు ఉదయం 9:30 గంటలకల్లా తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్సు తీసుకొని రైతు వేదికలకు వెళ్లి పర్మిట్లు రాయించుకోవాలని ఆమె సూచించారు. 30 కిలోల జీలుగ బస్తా అసలు దొర 4905 రూపాయలు, సబ్సిడీ ధర 2452.50 రూపాయలు మాత్రమే చెల్లించి తీసుకోవాలన్నారు. ఇది రెండున్నర ఎకరాలకు ఒక బస్తా ఇవ్వడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# ఎడిటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 25 ప్రజా కలం : సీనియర్ జర్నలిస్ట్, ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎలుగు లింగన్నను తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) తరఫున ఆదిలాబాద్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా ఆయన నియమితులైనందుకు, జిల్లా ఎడిటర్స్ సంఘం ఘనంగా




సన్మానించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్ ( సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్) మాట్లాడుతూ... జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా ఎంపికైన లింగన్నకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. పాత్రికేయ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న లింగన్న ఈ కమిటీలో సభ్యునిగా ఉండటం వల్ల జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కమిటీలో సభ్యునిగా లింగన్నను ఎంపిక చేసినందుకు టీజేఏ ఫౌండర్, సీనియర్ జర్నలిస్ట్ ఉప్పల లక్ష్మణ్ కు అసోసియేషన్ తరఫున ఫిరోజ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఏ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతులతోనే భూసార రక్షణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 25:

రైతులు రసాయన ఎరువులను పక్కన పెట్టి, పూర్తిగా సేంద్రీయ పద్ధతులలో పంటలను సాగు చేయాలని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వేల్పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం కింద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి



వ్యవసాయం ద్వారానే భూమి సారవంతాన్ని కాపాడుకోగలమని, తద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని సూచించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా మండలంలోని పచ్చలనడుకుడ, కొత్తపల్లి గ్రామాలకు చెందిన 125 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అందిస్తున్న నాణ్యమైన విత్తనాలతో రాబోయే వానాకాలం సీజన్‌లో పంటలను సాగు చేసుకోవాలని కోరారు. భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను రైతులకు సరిపడా సరఫరా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు అనిల్ గౌడ్, అక్లూర్ సర్పంచ్ జిన్న జనార్దన్, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఉట్టూరి గంగాధర్, మండల వ్యవసాయ అధికారి బి. రాజు, ఏఈఓ స్నేహ, సీఆర్పీ సంపూర్ణ, శృతి మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కల్వకుంట్ల హిమాన్షు



వేములవాడ,(ప్రజా కలం ప్రతినిధి) మే 25: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామివారిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) మనవడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనయుడు కల్వకుంట్ల హిమాన్షు సోమవారం వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయాల ప్రకారం కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతలు, ఆధ్యాత్మిక ప్రాధాన్యంపై ఆలయ అర్చకులు హిమాన్షుకు వివరించారు. పూజల అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హిమాన్షును మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. వేములవాడకు వచ్చిన హిమాన్షుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.



# గాంధీలో జూడాల ఆందోళన

## ..విధులను బహిష్కరించి నిరసన

## వైద్యుడిపై రోగి బంధువు భౌతిక దాడి

## వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్.. రంగంలోకి డీఎంఈ

సికింద్రాబాద్, మే 25 :ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్‌లోని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై ఓ రోగి బంధువు భౌతిక దాడికి చేయడాన్ని నిరసిస్తూ జూడాలు (జూనియర్ డాక్టర్లు) అత్యవసర సేవలు మినహా మిగిలిన విధులను బహిష్కరించి ఆందోళనకు చేపట్టారు. ఆసుపత్రి ప్రాంగణంలోనే బైఠాయించి ప్రభుత్వానికి, ఆసుపత్రి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆసుపత్రి లోని ఏఎంసీ (ఆర్ఐసీయూ) వార్డులో విధులు నిర్వహిస్తున్న పీజీ మొదటి సంవత్సరం విద్యార్థి డాక్టర్ శివశంకర్‌పై ఓ రోగి బంధువు ఒక్కసారిగా దాడి చేశారు. వైద్యుడిని తీవ్ర పదజాలంతో దూర్భాషలాడుతూ భౌతిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో దిగ్భ్రాంతికి గురైన తోటి వైద్యులు, జూడాలు వెంటనే అప్రమత్తమై విధులను నిలిపివేశారు. ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న వైద్యులపై తరచూ దాడులు జరుగుతున్నా.. ప్రభుత్వం కంటితుడుపు చర్యలకే పరిమితమవుతోందని జూనియర్ డాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రక్షణ కరువవుతున్నదని జూడాలు:

ఆందోళన చేపట్టిన జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు, ఆసుపత్రుల్లో వైద్యులకు కనీస రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. భయాందోళనల మధ్య విధులు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ఆసుపత్రుల్లో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం శాశ్వతంగా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని, అప్పుడే రోగులకు మెరుగైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు.

సంఘటన పై డీఎంఈ అత్యవసర సమీక్ష:

జూడాల ఆందోళనతో ఆసుపత్రిలో వైద్య సేవలకు విఘాతం కలగకుండా ఉండేందుకు వైద్య విద్యా సంచాలకులు (డీఎంఈ) డాక్టర్ నరేంద్ర కుమార్ తక్షణమే గాంధీ ఆసుపత్రికి చేరుకున్నారు. జూనియర్ డాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఆసుపత్రి లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు, వైద్యుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి స్పష్టమైన భద్రతా వాతావరణం కల్పిస్తామని డీఎంఈ భరోసా ఇవ్వడంతో జూడాలు తమ తదుపరి కార్యాచరణపై చర్చిస్తున్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని కోరిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



మహేశ్వరం, మే 25,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్ పేట్ కల్వకోల్ పెండ్యాల బీటీ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సూచించారు ఆదివారం మండల్ పరిధిలోని కల్వకోల్ పెండ్యాల అమీర్ పెట్ బీటీ రోడ్డు నిర్మాణం పనులు ఆమె అధికారులు ప్రజాప్రతినిధితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో తను మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపి అమీర్ పెట్ పెండ్యాల కల్వకోల్ గ్రామ రైతులు ప్రజలు అసౌకర్యం బీటీ రోడ్డు నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేశామని స్పష్టం చేశారు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణానికి మట్టి దొరకపోవడంతో రోడ్డు పక్కన కొంత మంది రైతులు అభ్యంతరాలు తెలపడంతో పనులు ఆలస్యం జరిగాయి రోడ్డు పనులు నాణ్యతగా తొందరగా చేయాలని కాంట్రాక్టర్లు అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాకముందే పనులు చేయాలని ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే కల్వకోల్ పెండ్యాల గ్రామస్తులు అమీర్ పెట్ వెళ్లడానికి సులభంగా ఉంటుందన్నారు. అనంతరం అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి రోడ్డు పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ గారు మరియు మాజీ సర్పంచ్ తామస్ రెడ్డి ఎమ్మెల్యే ని కలిసి రోడ్డు పనులతో పాటు మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ సర్పంచ్ తామస్ రెడ్డి ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, బక్కని రవి మాదిగ, బొజ్జం చంద్రయ్య, అరటి వెంకటేష్, పర్వతాల గౌడ్, గుర్రంపల్లి మల్లేష్, బదును ప్రవీణ్,బక్కని రాజు, జంపుల రాఘవేందర్, బొజ్జం కుమార్, అరటి రాఘవేందర్, తొంట రవీందర్, మధు రెడ్డి, బక్కని అశోక్, బండి రాజు, గూడెం కుమార్, ఆశపాలి శంకరయ్య, కావాలి శ్రీకాంత్, బదును, అనిల్, బక్కని సుమన్, బక్కని సిద్దేశ్, బక్కని భరత్ కుమార్, ఎర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల భవనంలో అగ్ని ప్రమాదాల నివారణపై సదస్సు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 25:

చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని, ప్రతి ఒక్కరూ "జాగ్రత్తే ప్రాణ రక్షణ" అనే భావంతో అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ ఫైర్ హెడ్ కానిస్టేబుల్ యు. సురేష్ సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని ఉద్యోగుల విశ్రాంతి భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఆర్థిక కార్యదర్శి నవజీవన్ ల ఆధ్వర్యంలో "అగ్ని ప్రమాదాలు – నివారణ చర్యలు" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అగ్నిమాపక సిబ్బంది హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సురేష్ మాట్లాడుతూ.. విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించాలని, వెలిగించిన దీపాలు, గ్యాస్ స్టవ్‌లను నిర్లక్ష్యంగా వదిలివేయకూడదని కోరారు. ఇళ్లలో, కార్యాలయాల్లో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రమాద సమయాల్లో ఆందోళన చెందకుండా ప్రశాంతంగా వ్యవహరించి, వెంటనే సహాయక సేవలకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే 101 నంబరుకు గానీ, లేదా ఆర్మూర్ అగ్నిమాపక కేంద్రం ఫోన్ నంబర్ 8712699228 కు గానీ ఫోన్ చేసి, ప్రమాదం జరిగిన స్థలం వివరాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఫైటర్స్ విజయేందర్, శ్రావణ్ గౌడ్, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తి స్థలాలను దర్శించిన ప్రముఖ తెలంగాణ కవి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 25:

భారతీయ సమాజాన్ని తమ దార్శనికతతో గొప్ప సంకల్పంతో వెలుగొందింపజేసిన ఆదర్శ దంపతులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గార్ల స్ఫూర్తి స్మారక స్థలం "సమతా భూమి", వారు నడిపిన తొలి పాఠశాలను ప్రముఖ తెలంగాణ కవి డాక్టర్ తైదల అంజయ్య కుటుంబ సమేతంగా సిద్దిపేట జిల్లా



నుంచి వచ్చి సందర్శించారు. వీరితో అంజయ్య సతీమణి రాజేశ్వరి, కూతురు శ్లేష, కుమారుడు నిశాంత్ లు ఉన్నారు. వీరివెంట ముంబై తెలంగాణ బహుజన ఫోరం నేత, కవి బి.ద్రావిడ్ మహారాజ్ కూడా ఉండి వీరికి మహారాష్ట్ర పూణేలోని దర్శనీయ స్థలాలను చూపించారు. తదుపరి ముంబైకి కూడా వెళ్లి ప్రపంచాన్ని తన మేధస్సుతో ఓ విప్లవం వైపుకు నడిపిన సామాజిక సాంస్కృతిక రాజకీయ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ గారి నివాసమైన "రాజగృహ" తర్వాత సమాధియైన "చైత్యభూమి"ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త మూలనివాసి మాలజీ, స్థానిక బీఎస్పీ నేత నాగసేన్ మాలజీ, గాయకుడు భీంరత్న మాలజీ లు ముంబైకి విచ్చేసిన అతిథులకు భీం కలం, బుద్ధుడి పంచశీల కండువాలు కప్పి సన్మానించారు. సకల సమాజాన్ని నేటికి ప్రభావితం చేస్తున్న పూలే అంబేద్కర్ల ఆలోచన మార్గం మాత్రమే భారతదేశానికి అనుసరణీయమని ఈ సందర్భంగా వీరందరూ ముక్తకంఠంతో నినదించారు. నేడు ఓ/బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఆ గొప్ప మహనీయుల మార్గంలో నడవాలని, ఉద్యమ పర్యటన సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు ద్రావిడ్ మహారాజ్ పిలుపునిచ్చారు.

# యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షలు, ట్రాఫిక్ బందోబస్తు, అభ్యర్థులకు శుభాకాంక్షలు

కంటోన్మెంట్: మే 25: ప్రజా కలం ప్రతినిధి

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించిన యూపీఎస్సీ (UPSC) ప్రతిష్టాత్మక ప్రిలిమ్స్ పరీక్షల కోసం తిరుమల గిరి ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. బేగంపేట్, తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తు నిర్వహించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. బేగంపేట్‌లోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (వింగ్–ఎ & వింగ్–బి), సికింద్రాబాద్‌లోని యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్, బేగంపేట్ ఉమానగర్ లోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, పికెట్‌లోని కేవీ స్కూల్ లలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,400 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ చేసినట్లు తెలిపారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు అభ్యర్థులను, వారి తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించారు. ఇక పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులకు ట్రాఫిక్ పోలీసులు ప్లకార్డులతో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్సాహపరిచారు. ట్రాఫిక్ పోలీసుల సమర్థవంతమైన ప్రణాళికతో అభ్యర్థులంతా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని శంకర్ రాజు తెలిపారు.



# రావిరాల గ్రామ ప్రజల దాహం తీర్చే వారే లేరా?



- త్రాగునీరు కోసం అల్లాడుతున్న రావిరాల గ్రామ ప్రజలు
- రావిరాల గ్రామ ప్రజలకు వారానికి ఒకసారి త్రాగునీరు సరఫరా
- ప్రజలు అధికారులను నాయకులు ఎంత విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యం
- రావిరాల గ్రామ ప్రజల త్రాగునీరు కోసం పట్టించుకోని నాయకులు జిహెచ్ఎంసి అధికారులు
- మున్సిపల్ ఉన్నప్పుడు రావిరాల గ్రామ ప్రజలకు నీటి సరఫరా ఇబ్బంది రాలేదు
- జిహెచ్ఎంసి ఏర్పడిన వెంటనే తాగునీరుకు ఇబ్బంది ఎందుకు వచ్చింది
- గ్రామ ప్రజలకు త్రాగునీరుకు ఇబ్బందులేకుండా చూడాలి రావిరాల గ్రామ ప్రజల విజ్ఞప్తి

మహేశ్వరం, మే 25,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామ ప్రజలకు త్రాగునీరు కృష్ణ వాటర్ రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఇటు నాయకులు కానీ అటు అధికారులు కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తుక్కుగూడ మున్సిపాలిటీగా ఉన్నప్పుడు కృష్ణ వాటర్ త్రాగునీరు ఎలాంటి ఇబ్బందు లేకుండా సరఫరా అయింది. ఏమన్నా ప్రాబ్లం సమస్యలు ఉన్నప్పుడు మున్సిపల్ చైర్మన్ లేదా కౌన్సిలర్ అడిగి ఆ సమస్యను పరిష్కారం చేయించుకున్నారు. కానీ ఎప్పుడైతే జిహెచ్ఎంసి గా మారిందో వెంటనే త్రాగునీరు కృష్ణ వాటర్ సమస్య మొదలైంది. ఒక్కొక్కసారి వారం రోజులు ఐదు రోజులు ఇలా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో కూడా తెలియని పరిస్థితి గ్రామంలో ఏర్పడింది. ఎంతోమంది ఫిల్టర్ వాటర్ తాగలేక కృష్ణ వాటర్ అలవాటు చేసుకున్న వారు త్రాగునీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు త్రాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్న కనీసం నాయకులు అధికారులు పాటించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిహెచ్ఎంసి మారిన తర్వాత ప్రజలకు కనీస సౌకర్యాలు మెరుగుపడాలి కానీ మున్సిపల్ లో ఉన్న సౌకర్యాలు కూడా జిహెచ్ఎంసి మారిన తర్వాత లేకపోవడం స్థానిక ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిద్రపోతున్నారా లేక ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడానికి గల కారణాలేంటి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో మున్సిపల్ ఉన్నప్పుడు కనీసం స్థానిక నాయకులు పట్టించుకునేవారు ఇప్పుడు ప్రజల గురించి పట్టించుకునే నాయకులు లేకుండా పోయారు. వెంటనే ప్రజా సమస్యల గురించి పట్టించుకోవాలని అధికారులను స్థానిక నాయకులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అక్షిత వెంచర్ కారణంగా మాయమవుతున్న పొట్టికుంట

- అక్షిత వెంచర్లో కల్వర్టు ఒకవైపు కాలువ మరొకవైపు
- సెట్ బ్యాక్ లేకుండా పూర్తిగా రోడ్డు వరకు వెంచర్ నిర్మాణం
- భారీ వర్షం పడితే అక్షిత వెంచర్ నీటిలో మునగడం ఖాయం
- అక్షిత వెంచర్ కు హెచ్ఎండిఏ అధికారులు ఎలా పరిమిషన్ ఇచ్చారో
- వెంటనే అక్షిత వెంచర్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్





మహేశ్వరం, మే 25,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం తుమ్మలూరు కు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న అక్షిత వెంచర్ కారణంగా పొట్టి కుంట పూర్తిగా కనుమరుగవుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎండిఏ అధికారులు ఏ విధంగా వెంచర్ కు పర్మిషన్ ఇచ్చారు అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. భారీ వర్షం పడితే పూర్తిగా వెంచర్ మునిగిపోతుందని అదేవిధంగా అక్షిత వెంచర్ కల్వర్టు ఒకచోట ఉంటే వర్షపు కుంట నీరు బయటకెళ్లే కాలువ మరొకచోట చేశారు. అదేవిధంగా రోడ్డుకు సెట్ బ్యాక్ వదలకుండా పూర్తిగా రోడ్డు దగ్గర వరకు ప్లాట్లను చేశారు.

అక్షిత వెంచర్ ఇష్టానుసారంగా చేస్తున్న రెవెన్యూ అధికారులకు కానీ గ్రామపంచాయతీ అధికారులు కానీ ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హెచ్ఎండి అధికారులు ఏమి చూడకుండానే పర్మిషన్ ఇచ్చారా... అక్షిత వెంచర్ ఇష్టానుసారంగా చేసుకుంటూ పోతుంటే ఇక్కడ ప్రజలకు స్థానికులకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ఇటీవల భారీ వర్షం పడినప్పుడు పొట్టి కుంట లోకి మీరు వెళ్లాల్సి ఉండగా అక్కడ వెంచర్ అడ్డుగా ఉండడంతో వర్షం మీరు మొత్తం ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయింది. దీని కారణంగా వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాలు ఏర్పడ్డాయి ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చాలా ప్రమాదం ఏర్పడుతుందని వెంచర్ నిర్మాణం జరిగి భవిష్యత్తులో అక్కడ ఇల్లు ఏర్పడ్డ మరియు వర్షం కారణంగా ఉంచరు మునిగిపోతే అక్కడ ప్రజల పరిస్థితి ఏమిటి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇవన్నీ ఏమీ ఆలోచించకుండానే హెచ్ఎంటి అధికారులు పర్మిషన్ ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే వెంచర్ పై చర్యలు తీసుకొని నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్షపు నీరు వెళ్లే విధంగా వెంచర్ నిర్మాణం జరగాలని లేని పక్షంలో వెంచర్ పై కట్టిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అసైండ్ భూమిలో శ్రీ వనదుర్గా వైన్స్....!?

## -డబ్బులు మింగి అక్రమ దారిలో పర్మిషన్లు ఇచ్చిన ఎక్సైజ్ అధికారులు....!?

## -దుకాణం తొలగించాలని స్థానికుల డిమాండ్ -మెదక్ కలెక్టర్ కు పిర్యాదు చేసిన గ్రామస్తులు

మెదక్ మే 25(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లా కోల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడుపాయల టీ జంక్షన్ సమీపంలో కొనసాగుతున్న శ్రీ వనదుర్గ వైన్స్ దుకాణం ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రబిందువైంది. ప్రభుత్వానికి చెందిన అసైండ్ భూమిలోనే ఈ వైన్స్ షాపు నిర్మాణం చేపట్టి, బహిరంగంగానే వ్యాపారం సాగుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులు చూస్తూ ఊరుకోవడం,వెనుక భారీ ముడుపుల వ్యవహారం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, అసైండ్ భూమిలో ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు చేయరాదన్న నిబంధనలు ఉన్నప్పటికీ, శ్రీ వనదుర్గ వైన్స్‌కు మాత్రం ప్రత్యేక అనుకూలత చూపించారనే




విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు భారీ మొత్తంలో మామూళ్లు తీసుకుని నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు మంజూరు చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా? లేక కావాలనే కళ్లుమూసుకు న్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ఈ మద్యం దుకాణం కారణంగా గ్రామంలో సామాజిక వాతావరణం దెబ్బతింటోందని మహిళలు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు, నివాస ప్రాంతాలకు సమీపంలోనే బెల్ట్ షాపులు విక్రయాలు సాగడం వల్ల యువత చెడు అలవాట్ల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ, ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి అసైండ్ భూమిపై కొనసాగుతున్న శ్రీ వనదుర్గ వైన్స్ దుకాణాన్ని వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే అక్రమాలకు అండగా నిలిస్తే ప్రజలు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్న తలెత్తుతోంది.






# పేదలకు విద్యాదాత

## గొప్ప మానవతవాది అప్పికట్ల భరత్ భూషణ్

## మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

హైదరాబాద్,మే 25(ప్రజా కలం ప్రతినిధి)

పేదల విద్య కోసం,జాతి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గొప్ప మానవతవాది అప్పికట్ల భరత్ భూషణ్ అని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బంధు సోసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఆర్టిసి




అధికారి,డాక్టర్ భరత్ భూషణ్ జన్మదిన వేడుకలు,కార్మిక రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ చిలుకు స్వామిలకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ దళిత జాతిని సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకుపోవడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఎంతో మంది విద్యార్థులకు ఐఏఎస్,ఐపిఎస్ లతోపాటు ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేశారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేటి నాయకులు మనం పోట్లాడకుండా పేద వర్గాల కోసం వారి అభివృద్ధి కోసం దళితుల అందరం ఐక్యతతో ముందుకు వెళ్లాలని, రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కటం లేదని వారి కి రాజకీయ,విద్యా, ఉద్యోగాలలో దక్కాల్సిన వాటా కోసం మాదిగ మహాశక్తి పనిచేస్తుందని దళిత నాయకులు, మేధావులు, యువకులు అందరూ కలిసి రావాలని కోరారు. బంధు సోసైటీ అధ్యక్షులు పల్లెల వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె. సత్యనారాయణ, జెబి.రాజు,డాక్టర్ ఆరెపల్లి రాజేందర్,డా.పసునూరి రవీందర్,రాయపాటి రవి, గొల్లపల్లి దయానంద్, చొప్పర బాలకృష్ణ,ప్రొ. ముత్తయ్య,ఎద్దు యాదగిరి,మల్లయ్య బట్, స్కైలాబ్ బాబు,ప్రొ. మల్లేషం తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఫార్మ సిటీ వద్దు ఫ్యూచర్ సిటీయే ముద్దు

## మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

## కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)

మహేశ్వరం, మే 25,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఫ్యూచర్ సిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు గారు చేస్తున్న వ్యాఖ్యలను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హరీష్ రావు గారికి వారి పార్టీకి రాజకీయంగా ఫ్యూచర్ లేకపోవచ్చు... కానీ తెలంగాణ యువతకు, భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నారు. కాబట్టి ఫ్యూచర్ సిటీ వద్దు అనడం పూర్తిగా ప్రజావ్యతిరేక ధోరణి" అని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన ఫార్మాసిటీ కారణంగా భూగర్భ జలాలు కలుషితమై, పరిసర గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రసాయన కాలుష్యం వల్ల అనేక గ్రామాల్లో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని గుర్తు చేశారు.



అలాంటి ప్రమాదకర పరిస్థితులను అడ్డుకోవడానికి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రజా సంఘాల నాయకుడు కోదండరెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని తెలిపారు. ప్రజల ప్రాణాలు, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఫార్మాసిటీ ప్రాజెక్టును నిలిపివేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొస్తున్న "గ్రీన్ ఫార్మా -- ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టు పూర్తిగా పర్యావరణ హిత విధానాలతో రూపొందించబడిందన్నారు. ఇతర ప్రాంతాల్లో తయారైన మందులు, వ్యాక్సిన్లను కేవలం రీఫిల్లింగ్, ప్యాకింగ్, నిల్వ వంటి కాలుష్య రహిత కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేసే విధంగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించిందన్నారు.

ఫ్యూచర్ సిటీ ద్వారా మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతం అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి కేంద్రంగా మారబోతోందని కేఎల్ఆర్ గారు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు, ఆధునిక నివాస సముదాయాలు, స్కిల్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ప్రపంచ స్థాయి క్రీడా వసతులు, బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ, అంతర్జాతీయ విద్యాసంస్థలు, సూపర్ స్పెషాలిటీ మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పడనున్నాయని తెలిపారు. "మన పిల్లలు చదువు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... ప్రపంచ స్థాయి అవకాశాలను తెలంగాణలోనే అందించాలన్నదే రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని కేఎల్ఆర్ స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాల కంటే... ప్రజల భవిష్యత్తును నిర్మించే రాజకీయాలకు తెలంగాణ ప్రజలు ఎప్పుడూ మద్దతు ఇస్తారని ఆయన అన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com




## ముఖ్యమంత్రిని కలిసిన వాషర్మెన్ (రజక) కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్

కూకట్ పల్లి, మే 25, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర వాషర్మెన్(రజక)కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ దాసరిరాజు అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సీఎంను కలిసిన అజయ్ కుమార్కు ముఖ్యమంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాషర్మెన్ సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు కార్పొరేషన్ ద్వారా చేపట్టాల్సిన పథకాలపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్పొరేషన్ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. దాసరిరాజు అజయ్ కుమార్ మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 12 సవంత్సరాల తరువాత మొట్ట మొదటి సారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రజక సమాజం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. వాషర్మెన్ కార్పొరేషన్ సమాజ హక్కులు, యువతకు ఉపాధి అవకాశాలు, జి ఓ 102, యువత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. సీఎం ఇచ్చిన ప్రోత్సాహం తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందన్నారు. సామాజిక న్యాయం, బీసీ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తన నియామకం ఆ దిశగానే మరో కీలక అడుగని అజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వాషర్మెన్ కుటుంబాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## పుట్టినరోజు సమాజ సేవా, ఉచిత వైద్య శిబిరంతో బస్తీ వాసులకు వైద్యం, మందుల పంపిణీ

కంటోన్మెంట్:మే 25: ప్రజా కలం ప్రతినిధి
సమాజం పట్ల బాధ్యతతో, సేవా దృక్పథంతో పేదలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినంద నీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గోన శాంసన్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని అన్న నగర్లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పుట్టినరోజున కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడమే కాకుండా, పదిమందికి ఉపయోగపడేలా శాంసన్ రాజు సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అందరికి ఆదర్శమన్నారు. శ్రీగణేష్ ఫౌండేషన్ స్థాపించిన నాటి నుండి సేవే మా ధ్యేయం అనే నినాదంతో ఎన్నో ఏళ్లుగా ఉచిత వైద్య, కంటి, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు.ప్రభుత్వానికి,ఫౌండేషన్ కు పేదవాడి ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతని, ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యానికి దూరమవుతున్న వారికి ఇలాంటి మెగా శిబిరాలు ఒక వరమని స్పష్టం చేశారు.ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్న అనారోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రజలంతా ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ మెగా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో జనరల్ మెడిసిన్, గుండె, షుగర్, బీపీ, కంటి, దంత, ఆర్థో విభాగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అన్న నగర్తో పాటు చుట్టుపక్కల బస్తీల నుండి వందలాది మంది ప్రజలు ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.






## పేద,మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న సిగ్గులేని బిజెపి ప్రభుత్వం

### రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్

మల్కాజిగిరి,మే25(ప్రజా కలం ప్రతినిధి)

పేద,మధ్యతరగతి ప్రజలపై భారం పడుతున్న పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి ఆనంద్ బాగ్ అంబేద్కర్ చౌరస్తాలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సమీర్ కుశాల్ లతోపాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల జీవితాలపై పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం వల్ల భారం పడుతుందని వెంటనే వాటి ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం సిగ్గులేకుండా ప్రవర్తిస్తుందని తీవ్ర విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రేమ్ కుమార్,రాజు జితేంద్రనాథ్, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, సిరిగిరి నరసింహారావు, జీవన్ రెడ్డి, జిఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్,శ్రీరామ్ యాదవ్,సంతోష్ రాందాస్,ఇస్తారి,ధరణి కుమార్,పార్థ సారథి, నయ్యద్ బాబు,ఫరీద్, ఆశా,ప్రభావతి,శారద, ఇందిరా ప్రియదర్శిని, చిత్రా గోకుల్, పదహారు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మే 25 నుంచి 30 వరకు.... "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహణ.

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



సంగారెడ్డి, ప్రతినిధి మే 25:( ప్రజా కలం):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 25 నుండి 30 వరకు జిల్లాలో "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక పురోగతికి దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు, రుణ మేళాలు, మార్కెటింగ్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 25న అన్ని స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళా ఆర్థిక వారోత్సవంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ఎస్ హెచ్ జి ఎస్ , ఏ ఎల్ ఎఫ్ ఎస్, సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలపై చర్చించనున్నారు. మే 26 నుండి 30 వరకు మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తుల ప్రదర్శనలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలు, రుణ మేళాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై ప్రత్యేక సహాయం అందించనున్నారు. మే 27న మహిళా వ్యాపారవేత్తలకు మున్సిపాలిటీలలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేవలు అందించనున్నారు. మే 28న ఐ ఎం ఎస్ కార్యక్రమాలపై అవగాహన, ఎస్ ఎచ్ జి మహిళల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 29న రుణ మేళాలు, మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం, ఎస్ హెచ్ జి ఎస్ కు రుణాల మంజూరు కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 30న పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద క్రెడిట్ లింక్ సబ్సిడీ రుణాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన మహిళా సంఘాలకు ప్రయోజనాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ వారోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన కె.టి.ఆర్, ఎమ్మెల్యే మాధవరం

కూకట్ పల్లి మే 25:( ప్రజా కలం):: నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని... బాల నగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు.. ఎస్టీపి ప్లాంట్లు.. నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్ము ,పార్కులు ,ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలనగర్ ఫ్లైఓవర్ ,కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు... ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని ..దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు అన్నారు.. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మాట్లాడుతూ ఎస్. ఐ .ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు ...ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి.. అన్నది కేటీఆర్ గారు ప్రజలకు చెప్పడం జరిగింది.. అలాగే గతంలో కూకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని.. భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని.. కష్ట కాలంలో పార్టీ కండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని.. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ...ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు... ఎవరైతే కష్టపడతారో.. ప్రజల్లో కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు..



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మే 25,(ప్రజా కలం)

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (101) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--37, ఇతర శాఖలు -64 , మొత్తం దరఖస్తులు 101 అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి (లోకల్ బాడీస్) వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెర్నియా క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

### జిల్లా ఆసుపత్రి సూపర్నెంట్ --- డా. అన్నపూర్ణ

గజ్వేల్:25 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సోమవారం అత్యవసర పరిస్థితిలో నిర్వహించిన క్లిష్టమైన హెర్నియా శస్త్రచికిత్స విజయవంతమైంది. సంగారెడ్డి జిల్లా చింతలచెరువు గ్రామానికి చెందిన 29 ఏళ్ల అశ్విని అనే యువతి తీవ్రమైన"అబ్స్ట్రక్టెడ్



ఇన్సిషనల్ హెర్నియా"సమస్యతో ఆసుపత్రికి చేరుకున్నారు. పేగులకు రక్తప్రసరణ ఆగిపోవడంతో గ్యాంగ్రీన్ వచ్చే ప్రమాదం ఏర్పడిన నేపథ్యంలో వైద్య సిబ్బంది వెంటనే స్పందించి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అన్నపూర్ణ మాట్లాడుతూ,క్లిష్ట పరిస్థితుల్లోనూ వైద్య బృందం సమయస్ఫూర్తితో స్పందించి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించిందన్నారు. పేగులు దెబ్బతినకుండా వైద్యులు రోగిని కాపాడగలిగారని తెలిపారు.ప్రస్తుతం అశ్విని ఆరోగ్యం నిలకడగా ఉండి మెరుగుపడుతోందని పేర్కొన్నారు. ఈ శస్త్రచికిత్సలో జనరల్ సర్జన్ డా.ప్రేమ్,అనస్థీషియాలజిస్ట్ డా.మహిపాల్ కీలక పాత్ర పోషించారు.అలాగే నర్సింగ్ ఆఫీసర్ సునీల్,ఓటీ టెక్నీషియన్స్ వెంకట్, రాజ్కుమార్,పేషెంట్ కేర్ సిబ్బంది పి.రాజు,ఎ.స్రా మరియు సపోర్టింగ్ స్టాఫ్ యాదమ్మ సమయానికి స్పందించి సేవలు అందించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అన్నపూర్ణ మరియు ఆర్ఎంఓ డా.రాము వైద్య బృందాన్ని అభినందించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యవసర క్లిష్ట కేసులకు నాణ్యమైన వైద్యం అందుతున్నదానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలిచిందన్నారు.

## రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన వారికి టీ డీ ఆర్ ద్వారా న్యాయం చేయాలి -- ఎన్ సి సంతోష్

గజ్వేల్ :25 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతాన్ని ఇటీవల ( హెచ్ఎండిఏ) లిమిట్స్లో చేర్చడం వల్ల ఇక్కడ రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇదొక మంచి అవకాశం.గతంలో (టిడిఆర్) సర్టిఫికెట్లు కేవలం కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాలకే పరిమితం కావడం వల్ల, అప్పట్లో మనం ఈ సర్టిఫికెట్లు ఇవ్వలేకపోయాము.కానీ ఇప్పుడు బాధితులకు మార్కెట్ వాల్యూ కంటే 400 శాతం (నాలుగు రెట్లు) లబ్ధి చేకూరేలా జిఓ లు ఉన్నాయని,పాలకవర్గం ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులందరికి లబ్ది చేకూరె విధంగా మున్సిపాలిటీలోని( టిపిఎస్) సెక్షన్ అధికారులతో ఒక కమిటీ వేసి తక్షణమే బాధితుల వివరాలు సేకరించాలని కోరారు.అలాగే రోడ్డు విస్తరణలోని బాధితులకు గత నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం వారి ఇంటి నిర్మాణ అభివృద్ధిలో బాధితులందరికీ న్యాయం జరిగేలా కృషి చేయాలి అని అన్నారు

